

PRGI: APTEL/25/A2478

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దిన పత్రిక

సంపుటి: 11   సంచిక : 03   గుంటూరు   బుధవారం   30-09-2026   పేజీలు : 4   వెల : 2/-







# ఏఐ వీడియోలతో నీటి కరువు



**స్మార్ట్‌ఫోన్ తెరపై ఒక్క క్లిక్.. క్షణాల్లో 80ల నాటి రెట్రో రూపం, సరదాగా మాట్లాడే యానిమేషన్ అవతార్, సోషల్ మీడియా రీల్స్‌లో లైకుల వర్షం కురిపించే చిన్న వీడియో క్లిప్.. నేటి ఆధునిక సమాజం ఈ కృత్రిమ మేధ (ఏఐ) సృష్టిస్తున్న దృశ్య మాయాజాలంలో మైమరచి పోతోంది. అయితే.. వర్చువల్ క్లౌడ్‌లో జరిగే ఈ తేలికపాటి వినోదం వెనుక నేలమీద ఉన్న స్వచ్ఛమైన జలవనరులు నిశ్శబ్దంగా ఆవిరై పోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాహం కేకలు మిన్నంటుతున్న తరుణంలో.. మన చేతివేలి కొన చేసే అనవసర క్లిక్కు సమాజాన్ని నీటి కరువు కష్టాల తీరానికి చేరుస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.**

### కనిపించని డిజిటల్ దాహం..

కృత్రిమమేధ అనేది కేవలం గాల్లో తేలే అల్గారిథమ్ కాదు. దాని మనుగడకు అంతర్జాతీయంగా విస్తరించిన భారీ డేటా సెంటర్లు, లక్షలాది హై-ఎండ్ గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూ) నిరంతరం పనిచేయాలి. ఈ సర్వర్లు పనిచేసేటప్పుడు ఉత్పన్నమ య్యే విపరీతమైన వేడిని నియంత్రించడానికి శీతలీకరణ టవర్ల ద్వారా నీటిని నిరంతరం ప్రవహింపజేస్తారు. ఉష్ణోగ్రతను తగ్గించే క్రమంలో స్వచ్ఛమైన మంచినీరు నేరుగా వాతావరణంలోకి ఆవిరైపోతుం ది. డేటా సెంటర్లను 24 గంటలూ నడిపేందుకు అవసరమ య్యే భారీ విద్యుత్ ఉత్పత్తిలో (బొగ్గు ఆధారిత ప్లాంట్లు) అపారమైన నీరు పరోక్షంగా ఖర్చవుతుంది. ప్రత్యక్షంగా డేటా సెంటర్లలోని సర్వర్ల వేడిని తగ్గించడానికి, ఏఐ కోసం అవస రమైన భారీ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే పవర్ ప్లాంట్లలోను, ఏఐ చిప్‌లు, సెమీ కండక్టర్లను తయారుచేసే ప్లాంట్లలోను అత్యంత స్వచ్ఛమైన అల్ట్రా--ప్యూర్ వాటర్ వినియోగిస్తున్నారు.

### ఒక క్లిక్.. ఎంత నీటిని హరిస్తోందంటే..

అంతర్జాతీయ పరిశోధన సంస్థలైన యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ (జపాన్) ఏఐ ఆధారిత ఒక్కో డిజిటల్ ప్రక్రియకు ఖర్చయ్యే నీటి లెక్కలను వెల్లడించాయి. మనం నిత్యం జెమినీ, చాట్ జీపీటీలను అడిగే సాధారణ టెక్స్ట్ ప్రశ్నకు దాదాపు 25 మిల్లీలీటర్లు, సగటున 20 ప్రశ్నలకు దాదాపు 500 మిల్లీలీటర్ల (అరలీటరు) నీరు ఖర్చవుతోంది. ఇప్పుడు ట్రెండీగా మారిన 80ల నాటి రెట్రో ఏఐ ఫొటో తయారీకి 30 మిల్లీలీటర్లు అంటే రెండుగుక్కల నీరు ఆవిరవుతోంది.

మనకు నచ్చినట్టు పరిపూర్ణమైన ఫొటోకోసం ఒకవ్యక్తి సగటున 10 నుంచి 15 సార్లు రీ--ట్రై చేసినప్పుడు సుమారు లీటరు వరకు ఖర్చవుతుంది. 5 నుంచి 10 సెకన్ల నిడివిగల ఒక్క ఏఐ వీడియో కోసం దాదాపు 4.1 లీటర్ల నీరు ఆవిరవుతోంది. వీడియోల్లో ప్రతి ఫ్రేమ్‌ను క్లిష్టమైన డిఫ్యూజన్ మోడళ్ల ద్వారా రెండర్ చేయాల్సిరావడమే ఇందుకు కారణంగా నిపుణులు చెబుతున్నారు.

### మనదేశంలో సంక్షోభ తీవ్రత..

మనదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం మాత్రమే కాదు.. అత్యంత తీవ్రమైన జలసంక్షోభాన్ని ఎదుర్కొంటున్న దేశాల్లో ఒకటిగా మారబోతున్నట్టు యూఎన్‌వో ఆందోళన వ్యక్తంచేస్తోంది. నీతి ఆయోగ్ కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ ప్రకారం.. దేశంలో దాదాపు 60 కోట్లమంది ప్రజలు తీవ్రమైన నీటికొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో వెలికితీసే మొత్తం భూగర్భ జలాల్లో 25 శాతం మన దేశంలోనే జరుగుతోంది. మరోపక్క భారత్ డేటా సెంటర్ల హబ్‌గా మారుతోంది. ముంబై, చెన్నై, హైదరాబాద్, నోయిడా, విశాఖపట్నం వంటి నగరాలు డేటా సెంటర్ల కేంద్రాలుగా శరవేగంగా మారుతున్నాయి. ఇప్పటికే తాగునీటి కోసం వేసవిలో ట్యాంకర్లపై ఆధారపడే ఈ మెట్రో నగరాల్లో భారీ సర్వర్ల నిర్వహణ స్థానిక ప్రజల తాగునీటిపై తీవ్రమైన ఒత్తిడి తెస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ మితిమీరిన పోకడ నియంత్రణ లేకుండా కొనసాగితే రాబోయే కాలంలో మానవాళికి కష్టాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

### ముందున్నది గడ్డు కాలం..

- 2022 చివర్లో జనరేటివ్ ఏఐ విస్తరణ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఏఐ డేటా సెంటర్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష కోట్ల (ట్రిలియన్) లీటర్ల నీటిని వినియోగించాయి.
- యూఎన్ యూనివర్సిటీ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు ఏడాదికి దాదాపు 4.5 ట్రిలియన్ లీటర్ల నీటిని వినియోగిస్తున్నాయి. ఇందులో ఏఐ వాటా దాదాపు 20 శాతం (750 బిలియన్ లీటర్ల నుంచి 900 బిలియన్ లీటర్లు).
- నాలుగేళ్లుగా ఏఐ ట్రైనింగ్, ప్రాసెసింగ్, చిప్ తయారీకి 3 ట్రిలియన్ లీటర్లకు పైగా నీటిని వినియోగించారు.
- వాటర్ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం.. ఏఐ వినియోగం ఇలాగే పెరిగితే 2027 నాటికి ఏటా 6.6 ట్రిలియన్ లీటర్లకు చేరుకోవచ్చని అంచనా. ఇది డెన్మార్క్ లేదా యూకే వంటి దేశాల వార్షిక గృహావసర నీటి వినియోగంతో సమానం.

### అంతర్జాతీయంగా జల సంక్షోభం..

ఈ వినోద వినియోగం ప్రపంచంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులతో పోల్చినప్పుడు తీవ్రమైన పర్యావరణ అసమానతలను బయటపెడుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి నివేదికల ప్రకారం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 220 కోట్ల మందికి పైగా ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో లేదు. మరో 350 కోట్ల మంది కనీసం సంవత్సరం లో ఒక నెలపాటు తీవ్రమైన నీటి ఎద్దడిని అనుభవిస్తున్నారు. చవకైన భూమి, పన్ను మినహాయింపులు, అనుకూల వాతావరణం పేరుతో బహుళజాతి టెక్ సంస్థలు తీవ్ర నీటికొరత ఉన్న ప్రాంతాల్లోనే డేటా సెంటర్లను నిర్మిస్తున్నాయి. అమెరికాలోని అయోవా, అరిజోనా వంటి ప్రాంతాల్లో స్థానిక మున్సిపాలిటీల తాగునీటి సరఫరాలో 20 శాతం వరకు ఈ సర్వర్లే లాగేసుకుంటున్నాయి. నీటివనరులు కలుషితమై లేదా అడుగంటిపోవడంవల్ల ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల నుంచి లక్షలాదిమంది ప్రజలు వలసబాట పడుతుండగా, మరోవైపు విలాసవంతమైన డిజిటల్ వినోదం కోసం రోజూ కోట్లాది లీటర్ల నీటిని ఆవిరి చేసేస్తున్నారు.

### భారత్‌లో 60% ఏఐ రీల్స్ కోసమే..

భారతదేశంలో నిత్యం 7 నుంచి 10 కోట్లమంది క్రియాశీల ఏఐ వినియోగదారులు ఉన్నారు. సేల్స్‌ఫోర్స్, ప్యూ రీసెర్చ్, కాంటర్ సంస్థ గ్లోబల్ సర్వే, అధ్యయనం ప్రకారం భారతదేశంలో చాట్‌జీపీటీ, మిడ్‌జర్నీ, లెన్సా, పర్‌చాన్స్ వంటివి ఉపయోగించే మొత్తం క్రియాశీల భారతీయుల్లో దాదాపు 3.5 కోట్లమంది (38 శాతం) కేవలం కాలక్షేపం, సరదా, వినోదం కోసమే వాడుతున్నారు. వైరల్ ట్రెండ్స్ నడిచే సమయాల్లో ఈ సంఖ్య 5 కోట్లు దాటుతోంది. సోషల్ మీడియాలో వైరల్ ట్రెండ్‌లు నడిచే రోజుల్లో ఈ అనవసర వినియోగదారుల సంఖ్య అంతకుమించుతోంది. జెన్-జీ (వయసు 16-24) యువతలో 60% మంది రీల్స్, ఫేస్-స్వాప్, మీమ్స్ కోసమే గంటల తరబడి సర్వర్లను రీ--జనరేట్ చేస్తూ నీటిని కరిగిస్తున్నారు.


## ఏపీ విద్యా సంస్కరణలకు సింగపూర్ ప్రశంసలు.. లోకేశ్‌కు షణ్ముగం కితాబు

02


## గుసగుస..!




# కొచ్చిలో నారా లోకేశ్ కు ఆత్మీయ స్వాగతం పలికిన తెలుగు ప్రజలు

- **సౌత్ ఇండియా సదస్సు కోసం కేరళలోని కొచ్చికి మంత్రి లోకేశ్**
- **ఏపీ ప్రగతి పథంపై సదస్సులో కీలక ప్రసంగం చేయనున్న లోకేశ్**
- **పాలన, విద్య, ఉపాధి అవకాశాలపై చర్చించనున్నట్లు వెల్లడి**
- **కొచ్చిలో తెలుగు ప్రజల నుంచి ఘనస్వాగతం లభించిందన్న మంత్రి**
- **రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం**



ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్ కేరళలోని కొచ్చి చేరుకున్నారు. కొచ్చి వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'ఇండియా టుడే సౌత్ ఇండియా సమ్మిట్'లో పాల్గొనేందుకు ఆయన అక్కడికి వచ్చారు. ఈ సదస్సులో ఆయన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రగతి ప్రస్థానంపై కీలక ప్రసంగం చేయనున్నారు. "ఆంధ్రప్రదేశ్ ప్రగతి ప్రస్థానం -- పాలన, అభివృద్ధి, విద్య, ప్రపంచ స్థాయి లక్ష్యాలు" అనే అంశంపై మంత్రి లోకేశ్ ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలన, ఆర్థికాభివృద్ధి, విద్యా రంగంలో చేపడుతున్న సంస్కరణలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక అంశాలను ఆయన వివరించనున్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను కూడా ఆయన ఈ వేదికపై ప్రస్తావించనున్నట్లు తెలుస్తోంది. తన పర్యటనపై మంత్రి లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "కొచ్చిలో అడుగుపెట్టిన నాకు తెలుగు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్‌లో పాల్గొంటుండడం సంతోషంగా ఉంది. దక్షిణాదిలో అవకాశాలను తీర్చిదిద్దడంపై జరిగే ఈ చర్చలో పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. కాగా, కొచ్చిలో లోకేశ్ కు స్వాగతం పలికిన వారిలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ కూడా ఉన్నారు.

## ఇక్కడున్నది మోదీ-చంద్రబాబు-పవన్ అని గుర్తుంచుకోవాలి: సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్

- **మోదీ సహకారం, పవన్ హుషారుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామన్న చంద్రబాబు**
- **గత ప్రభుత్వ హయాంలో 880 కి.మీ. సీసీ రోడ్లు వేశారన్న చంద్రబాబు**
- **మేం రెండేళ్లలో 6,500 కి.మీ. వేశామని వెల్లడి**
- **అభివృద్ధికి అడ్డుపడితే ఎంతమాత్రం సహించబోమని హెచ్చరిక**
- **స్థానిక ఎన్నికల్లోనూ కూటమిదే విజయం ఖాయమన్న చంద్రబాబు**



కూటమి ప్రభుత్వం పేదలకు పట్టాభిషేకం చేస్తుంటే, మరికొందరు విధ్వంసంతో రక్తాభిషేకం చేస్తామంటున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించే ప్రసక్తి లేదని, ఇక్కడ ఉన్నది మోదీ, చంద్రబాబు, పవన్ అని గుర్తుంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రత్యర్థులను హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలోని విధ్వంసానికి, నేటి కూటమి ప్రభుత్వ వికాసానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఉదయగిరి నియోజకవర్గంలో నిర్వహించిన 'పల్లె పండుగ-3.0' బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, తన అనుభవం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ హుషారుతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రక విజయాన్ని అందించారని, ప్రస్తుతం ఆ ప్రజాదరణ మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమిదే ఘనవిజయమని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పల్లెలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కనీస సౌకర్యాల కల్పనకు కూడా నిధులు లేని దుస్థితి నెలకొందని విమర్శించారు. గత ఐదేళ్లలో కేవలం 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు మాత్రమే నిర్మిస్తే, తమ ప్రభుత్వం కేవలం రెండేళ్ల వ్యవధిలోనే 6,500 కిలోమీటర్ల రోడ్లను నిర్మించిందని చంద్రబాబు వివరించారు.


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. రైతు బజార్లలో కిలో ఉల్లి రూ. 35కే

- ఉల్లి ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి
- రైతు బజార్లలో కిలో ఉల్లి రూ. 35కే విక్రయం
- మొదటి దశలో విజయవాడలో రేపటి నుంచి అమ్మకాలు
- కుటుంబానికి నెలకు 2 కిలోల చొప్పున పంపిణీ



సామాన్యులకు ఊరటనిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న ఉల్లి ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు రైతు బజార్లలో కిలో ఉల్లిపాయలను రూ. 35కే సబ్సిడీ ధరతో విక్రయించనున్నారు. తొలిదశలో భాగంగా రేపటి (సెప్టెంబర్ 30) నుంచి విజయవాడలోని అన్ని రైతు బజార్లలో ఈ విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ విక్రయాల కోసం ఆధార్ లేదా రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 2 కిలోల వరకు సబ్సిడీ ఉల్లిపాయలు అందజేస్తారు. సామాన్యులపై పెరుగుతున్న ఉల్లి ధరల భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. విజయవాడలో లభించే స్పందన, డిమాండ్‌ను బట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రైతు బజార్లకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. మార్కెట్‌లో ఉల్లి ధరలు అదుపులోకి వచ్చే వరకు ఈ సబ్సిడీ విక్రయాలను కొనసాగించాలని అధికారులు యోచిస్తున్నారు.

## సైబర్ స్టాకింగ్ పెరిగింది.. మహిళలు అప్రమత్తంగా ఉండాలి: ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్

- సాంకేతికత వాడకంతో సైబర్ స్టాకింగ్ పెరిగిందన్న ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్
- ఆన్‌లైన్ వేధింపులకు గురైతే కుటుంబసభ్యులకు చెప్పాలని మహిళలకు సూచన
- హెల్ప్‌లైన్ నెంబర్లు 181, 112, 1930 గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి



టెక్నాలజీ వినియోగం పెరగడంతో భౌతిక వేధింపుల (ఫిజికల్ స్టాకింగ్) కంటే సైబర్ స్టాకింగ్ (ఆన్ లైన్ వేధింపులు) కేసులు ఎక్కువయ్యాయని, ఆన్‌లైన్ వేధింపుల పట్ల మహిళలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ సూచించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జాతీయ మహిళా కమిషన్ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ నిర్వహించిన 'స్టాకింగ్ నివారణ' అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ద్వారా వేధించడం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటివి పెరిగాయని శైలజ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నంబర్‌ను బ్లాక్ చేసినా కొత్త నంబర్ల నుంచి పదేపదే కాల్స్ లేదా మెసేజ్‌లు రావడం కూడా స్టాకింగ్ కిందకే వస్తుందని వివరించారు. అపరిచితుల నుంచి వచ్చే బహుమతులు, తమ ఫొటోలతో సృష్టించిన నకిలీ సోషల్ మీడియా ప్రొఫైళ్లు, వ్యక్తిగత ఫొటోల దుర్వినియోగంపై జాగ్రత్తగా ఉండాలన్నారు. వేధింపులకు గురైనప్పుడు సామాజిక అపవాదుకు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు లేదా కుటుంబసభ్యులకు తెలియజేయాలని శైలజ సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేయడం ద్వారా సమస్య తీవ్రం కాకుండా నివారించవచ్చన్నారు. ఫిర్యాదు చేసే సమయంలో మహిళా పోలీసు అధికారిని కోరే హక్కు, జీరో ఎఫ్ఐఆర్ ప్రాముఖ్యత గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు. వీటితో పాటు మానసిక ధైర్యం కూడా చాలా అవసరమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 181 (మహిళా హెల్ప్‌లైన్), 112 (అత్యవసర సేవలు), 1930 (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) నంబర్లను, శక్తి యాప్‌ను ఉపయోగించుకోవాలని ఆమె మహిళలకు సలహా ఇచ్చారు. ఇటీవల వైద్య విద్యార్థుల ఆత్మహత్యల పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఆమె, విద్యాసంస్థలు విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించి, కౌన్సెలింగ్ సదుపాయాలు కల్పించాలని కోరారు.

## పరీక్షకు వెళుతుంటే బస్ ఆపలేదు.. అడ్డుకొని ప్రశ్నించిన బాలిక

కర్ణాటకలో ఓ పాఠశాల విద్యార్థిని ప్రదర్శించిన సాహసం సర్వత్రా చర్చనీయాంశమైంది. బస్టాప్‌లో బస్సు ఆపకుండా వెళ్లిన డ్రైవర్‌ను ఆమె నిలదీసింది. తోటి విద్యార్థులతో కలిసి బస్సును వెంబడించి, దానికి అడ్డంగా నిలబడి డ్రైవర్‌ను, కండక్టర్‌ను గట్టిగా ప్రశ్నించింది. ఈ ఘటన తుమకూరు జిల్లాలో చోటుచేసుకుంది. తుమకూరు జిల్లా బి. హోసహళ్లి గ్రామంలో ఈ సంఘటన జరిగింది. హట్టి-ముండార్గి నుంచి కొప్పళ నగరానికి వెళుతున్న కేఎస్ఆర్టీసీ బస్సు, హోసహళ్లి బస్టాప్ వద్దకు చేరుకుంది. అక్కడ బస్సు కోసం వేచి చూస్తున్న విద్యార్థినులు బస్సును ఆపాలని డ్రైవర్‌కు సైగలు చేశారు. అయితే, డ్రైవర్ బస్సును ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. ఆ రోజు పాఠశాలలో పరీక్ష ఉండటంతో విద్యార్థినులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీంతో వారు బస్సును కొంత దూరం వెంబడించి ఆపగలిగారు. వారిలో ఓ బాలిక బస్సుకు అడ్డంగా నిలబడి, "మాకు ఈరోజు స్కూల్లో పరీక్ష ఉంది. మీరు బస్సు ఆపకపోతే మేము పాఠశాలకు ఎలా వెళ్లాలి? పరీక్ష రాయలేకపోతే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు?" అని డ్రైవర్‌ను, కండక్టర్‌ను నిలదీసింది. ఆమెకు మద్దతుగా తోటి విద్యార్థులు కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు.

## ఏపీ విద్యా సంస్కరణలకు సింగపూర్ ప్రశంసలు.. లోకేశ్‌కు షణ్ముగం కితాబు

- ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేశ్‌తో సింగపూర్ హోం మంత్రి షణ్ముగం భేటీ
- రాష్ట్రంలో విద్యా సంస్కరణలను ప్రశంసించిన సింగపూర్ మంత్రి
- మాదకద్రవ్యాల నియంత్రణ, విద్యారంగంలో ఏపీకి సహకారం అందిస్తామని హామీ
- ఏపీ ఐటీఐలను సింగపూర్ ఐటీఈతో అనుసంధానించాలని నిర్ణయం
- డ్రాపౌట్లను సున్నా శాతానికి తగ్గించాలని షణ్ముగం సూచన



ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వినూత్న సంస్కరణలను సింగపూర్ ప్రభుత్వం ప్రశంసించింది. రాష్ట్ర విద్యావ్యవస్థ బలోపేతానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని సింగపూర్ హోం, న్యాయశాఖల మంత్రి కె. షణ్ముగం హామీ ఇచ్చారు. మంగళవారం తిరుమలలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో ఆయన భేటీ అయ్యారు. శ్రీవారి దర్శనం అనంతరం ఇరువురు నేతలు రాష్ట్ర అభివృద్ధి, విద్యా సంస్కరణలు, మాదకద్రవ్యాల నివారణ వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను, ముఖ్యంగా విద్యారంగంలో తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులను మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పనితీరుతో పాటు విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి షణ్ముగం ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాలల్లో డ్రాపౌట్ రేటును సున్నా శాతానికి తగ్గించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి షణ్ముగం సూచించారు. బడి మానేసే పిల్లలే భవిష్యత్తులో మాదకద్రవ్యాల బారిన పడే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సింగపూర్ తరహా కఠిన చట్టాలు అవసరమని అభిప్రాయపడుతూ, డ్రగ్స్ రహిత ఏపీ నిర్మాణానికి తమ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న తీరును మంత్రి లోకేశ్ వివరించగా, ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలను స్వయంగా సందర్శించేందుకు మంత్రి షణ్ముగం ఆసక్తి వ్యక్తం చేశారు. అలాగే, యువతకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణ అందించే లక్ష్యంతో ఏపీలోని ఐటీఐలను సింగపూర్‌కు చెందిన 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్' (ఐటీఈ)తో అనుసంధానించేందుకు పరస్పరం సహకరించుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించారు.

## గుంటూరులో మరో వ్యభిచార దందా బట్టబయలు.. పోలీసుల అదుపులో బెంగాల్ యువతులు

- గుంటూరు గెస్ట్ హౌస్‌లో వ్యభిచార కార్యకలాపాలు
- పశ్చిమ బెంగాల్‌కు చెందిన యువతులతో పాటు 10 మంది అదుపులోకి
- నిర్వాహకురాలు, విటులు, లాడ్జి మేనేజర్‌ను పట్టుకున్న పోలీసులు
- 11 సెల్‌ఫోన్లు స్వాధీనం
- టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, నల్లపాడు పోలీసుల సంయుక్త ఆపరేషన్



గుంటూరు నగరంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న మరో వ్యభిచార ముఠా గుట్టురట్టయింది. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రింగ్ రోడ్డులో ఉన్న ఓ గెస్ట్ హౌస్‌పై పోలీసులు మెరుపుదాడి చేసి, పది మందిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన యువతులు కూడా ఉండటంతో, ఇది అంతర్రాష్ట్ర ముఠా పనేనని పోలీసులు అనుమానిస్తున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ), నల్లపాడు పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. ఫేజ్-1 రింగ్ రోడ్డు మొదటి లైన్‌లో ఉన్న దేవి గెస్ట్ రూమ్స్‌లో వ్యభిచారం జరుగుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి మంగళవారం మధ్యాహ్నం పక్కా సమాచారం అందింది. దీంతో ఎస్‌బీ సీఐ-1 ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్, నల్లపాడు ఎస్ఐ కృష్ణబాజీ తమ సిబ్బందితో కలిసి గెస్ట్ రూమ్స్‌లోని 102వ నంబర్ గదిపై దాడి చేశారు. ఈ దాడిలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఆరుగురు యువతులు, స్థానిక మహిళ ఒకరు, ఇద్దరు విటులు, లాడ్జి మేనేజర్‌తో సహా మొత్తం 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 11 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు శ్రీనగర్‌కు చెందిన లక్ష్మి అనే మహిళ ఈ రాకెట్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అరెస్ట్ చేసిన నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి విచారణ మరియు చట్టపరమైన చర్యల నిమిత్తం నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పల్లె పండుగ 3.0 ప్రారంభం.. గ్రామాలకు రూ.11,085 కోట్లు: సీఎం చంద్రబాబు

- ఉదయగిరిలో 'పల్లె పండుగ-3' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.1,185 కోట్లు కేటాయించినట్లు ప్రకటన
- గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనతో తమ రెండేళ్ల పాలనను పోల్చిన ముఖ్యమంత్రి
- వెలిగొండ ఫేజ్-2 పూర్తితో పాటు ఉదయగిరి ప్రాంతానికి పలు ప్రాజెక్టులు మంజూరు
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ఎన్డీయే ప్రభుత్వ మంత్రమని స్పష్టీకరణ



రాష్ట్రంలోని పల్లెల్లో నవోదయానికి నాంది పలుకుతూ ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'పల్లె పండుగ-3' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. డబుల్ ఇంజన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "2024 ఎన్నికల్లో ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. మీరు వేసిన ఒక్క ఓటు కూడా వృథా కాలేదు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాం. నా అనుభవం, పవన్ కల్యాణ్ గారి ఉత్సాహం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం" అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు విధ్వంసానికి గురయ్యాయని, రోడ్లు గుంతలమయమై, వీధి దీపాలు వెలగని దుస్థితి ఉండేదని ఆయన విమర్శించారు.

**గ్రామీణ రోడ్ల నిర్మాణంలో రికార్డు..** 'పల్లె పండుగ-3'లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 15,500 కిలోమీటర్ల బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని సీఎం వివరించారు. మరో రూ.2,700 కోట్లతో 6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మిస్తామని, ప్రతి ఇంటి ముందూ బురద లేని రోడ్లు ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 880 కిలోమీటర్ల రోడ్లు వేస్తే, తమ ఎన్డీయే ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే 6,500 కిలోమీటర్ల రోడ్లు వేసి చరిత్ర సృష్టించిందని పోల్చి చెప్పారు. "అప్పుడు ఖర్చుపెట్టిన డబ్బులు దొంగల జేబుల్లోకి పోయాయి, ఇప్పుడు మేము ఖర్చుపెట్టే ప్రతి పైసా మీ ఊరిలో అభివృద్ధి రూపంలో కనిపిస్తోంది," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**పవన్ నాయకత్వంలో పంచాయతీరాజ్ అద్భుతం**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ అద్భుతమైన మార్పులు తీసుకొచ్చిందని సీఎం ప్రశంసించారు. రెండున్నర దశాబ్దాల తర్వాత 10,000 మందికి పదోన్నతులు కల్పించడం, నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4,136 కోట్లు విడుదల చేయించడం వంటి విజయాలను ఆయన గుర్తుచేశారు. పంచాయతీరాజ్ శాఖకు 13 జాతీయ అవార్డులు రావడం పవన్ పనితీరుకు నిదర్శనమని కొనియాడారు.

**ఉదయగిరికి వరాల జల్లు**

- ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి పలు కీలక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి మంజూరు చేశారు.
- 65,000 ఎకరాలకు సాగునీరు అందించే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ కాలువ పనులకు రూ.52.52 కోట్లు.
- 90,000 ఎకరాలకు సాగునీరు, 2.35 లక్షల మందికి తాగునీరు అందించే సోమశిల హైలెవల్ కెనాల్ ఫేజ్-1 భూసేకరణకు రూ.85 కోట్లు.
- రూ.3,876 కోట్ల పెట్టుబడితో 5,100 మందికి ఉద్యోగాలిచ్చే డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఉదయగిరిని తీర్చిదిద్దేందుకు అవసరమైన క్లియరెన్సులు.
- కనిగిరిలోని 189 ఫ్లోరైడ్ గ్రామాల సమస్య పరిష్కారానికి రూ.100 కోట్లు.

వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-2ను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

**సంక్షేమం, అభివృద్ధి మా మంత్రం**

ఎన్నికల్లో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను నిలబెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, రూ.4,000 పెన్షన్ వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులతో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో బయటకు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అభివృద్ధికి ఎవరైనా అడ్డువస్తే ఉపేక్షించేది లేదని, సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్‌పై చంద్రబాబు ప్రశంసల వర్షం.. ఉద్యమ స్ఫూర్తితో పల్లెల అభివృద్ధి!

- ఉద్యమ స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తున్న పవన్‌కు సీఎం అభినందనలు
- గత ప్రభుత్వం ఐదేళ్లలో 880 కి.మీ. సీసీ రోడ్లు వేస్తే, కూటమి రెండేళ్లలో 6500 కి.మీ. వేసింది
- పంచాయతీరాజ్ శాఖలో 10 వేల మందికి పదోన్నతులు కల్పించామని వెల్లడి
- కూటమి ప్రభుత్వంపై ప్రజల నమ్మకం పెరిగిందని, పంచాయతీ ఎన్నికల్లో గెలుపు ఖాయమని ధీమా




ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వ పటిమపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. పల్లె పండుగ-3.0 కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఆయన, పవన్ కల్యాణ్ ఒక ఉద్యమ స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ పల్లెల ప్రగతిలో తనదైన ముద్ర వేసిందని పేర్కొంటూ, ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో మూడు పల్లె పండుగలను అత్యంత విజయవంతంగా నిర్వహించుకున్నాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని నిలబెడుతున్నాం. 2024 ఎన్నికల్లో ప్రజలు వేసిన ఓటు వృథా కాలేదని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం" అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పల్లెలు తీవ్ర విధ్వంసానికి గురయ్యాయని, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేలేని దుస్థితి నుంచి నేడు పవన్ కల్యాణ్ గ్రామాలను అభివృద్ధి బాట పట్టించారని వివరించారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా ఆయన ఏకరువు పెట్టారు. సుమారు రెండున్నర దశాబ్దాల విరామం తర్వాత పంచాయతీరాజ్ శాఖలో 10 వేల మందికి పదోన్నతులు కల్పించామని, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4,136 కోట్లు విడుదల చేశామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మిస్తే, తమ ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే 6,500 కిలోమీటర్ల రోడ్లు వేసి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ప్రజాధనం దొంగల జేబుల్లోకి వెళ్లగా, నేడు అభివృద్ధి పనులు ప్రజల కళ్లకు కనిపిస్తున్నాయని విమర్శించారు. ఇదే ఉత్సాహంతో రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## నైపుణ్యాలే అభివృద్ధికి చోదకశక్తి: ముఖ్యమంత్రి చంద్రబాబు

- విజయవాడలో మిషన్ కర్మయోగి దక్షిణాది రాష్ట్రాల సదస్సు
- ఉద్యోగుల సామర్థ్యాల పెంపులో ఏపీకి దేశంలోనే ప్రథమ స్థానం
- పాలనలో టెక్నాలజీ వాడకం పెరగాలని సీఎం చంద్రబాబు పిలుపు
- నేర్చుకున్న నైపుణ్యాలు సేవల నాణ్యతలో కనిపించాలని స్పష్టీకరణ

దేశాభివృద్ధిలో రాబోయే రెండు దశాబ్దాలు అత్యంత కీలకమని, ప్రజల మారుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాలనా వ్యవస్థల్లో విప్లవాత్మక మార్పులు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. నైపుణ్యాభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలో మంగళవారం నిర్వహించిన "మిషన్ కర్మయోగి" దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాల పెంపులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు ప్రకటించిన పురస్కారాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, ఏపీఎస్‌డీపీఎస్ ఈడీ వీఆర్ అలపర్తి స్వీకరించారు. ఈ విభాగంలో కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలు వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచి అవార్డులను అందుకున్నాయి. శిక్షణ అంటే కేవలం ధ్రువపత్రాలు పొందడం మాత్రమే కాదని, నేర్చుకున్న నైపుణ్యాలు ప్రజలకు అందే సేవల నాణ్యతలో ప్రతిబింబించాలని సీఎం పేర్కొన్నారు. "ఒక రెవెన్యూ అధికారి సమస్యను వేగంగా పరిష్కరించడం, ఉపాధ్యాయుడు మెరుగ్గా బోధించడం వంటి సానుకూల మార్పులే శిక్షణకు అసలైన గీటురాయి" అని ఆయన వివరించారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినప్పటికీ, ఇంకా పాత నిబంధనలు, అనవసరమైన పేపర్‌వర్క్‌ను కొనసాగించడం సరికాదని, పాలనా ప్రక్రియలను సమూలంగా సంస్కరించాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి అత్యాధునిక సాంకేతికతలను విస్తృతంగా వినియోగించుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు సోషల్ మీడియాలో సమయాన్ని వెచ్చించే బదులు, 'ఐగాట్-మిషన్ కర్మయోగి' వేదిక ద్వారా తమ వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం కేవలం నియంత్రణ వ్యవస్థగా కాకుండా, ప్రజలను సాధికారత దిశగా నడిపించేదిగా ఉండాలని, తద్వారా 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో పలు దక్షిణాది రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# మాజీసైనికుల సంక్షేమము లో వారి సమస్యలను పరిష్కరిస్తున్న రాష్ట్ర మరియు బాపట్ల మాజీసైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్



**ది 29 సెప్టెంబర్ 2026 బాపట్ల. (బాపట్ల క్రైమ్ కౌంటర్).** రాష్ట్ర, బాపట్ల మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస వరప్రసాద్ గత 12 ఏళ్లుగా మాజీ సైనికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఈ నెల 22వ తేదీన వేటపాలెం మండలం, కొత్తపేట, సంపత్ నగర్‌కు చెందిన నాయక్ జయచంద్ర అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. వరప్రసాద్ జాతీయ జెండాతో ఆయనకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, తదుపరి కార్యాచరణను వివరించారు. దానిలో భాగంగా, ఈరోజు ఆయన భార్య హెప్సీ తన భర్త మరణ ధృవీకరణ పత్రంతో బాపట్ల నరశెట్టివారి పాలెంలోని మాజీ సైనికుల కార్యాలయానికి రాగా, వర ప్రసాద్ సేవా కేంద్రం ద్వారా ఆ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, కుటుంబ పింఛనుకు సంబంధించిన సేవలను అందించారు. ఇంతటి విషాదకరమైన పరిస్థితిలో ఎటు వెళ్లాలో, ఏం చేయాలో తెలియక సతమతమవుతున్న హెప్సీ, సంఘంలోని మాజీ సైనికులకు అండగా నిలిచి, అన్ని విధాలా సహాయం చేసి, వారి అవసరాలు, సమస్యలను పరిష్కరించి, ఓదార్చిన సంక్షేమ సంఘం అధ్యక్షుడు వర ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వర ప్రసాద్ మాట్లాడుతూ, మాజీ సైనికులకు, వారి కుటుంబాలకు అండగా నిలబడి, వారి సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. వర ప్రసాద్ వంటి అంకితభావం కలిగిన ప్రజా సేవకుడు లభించడం తమ అదృష్టమని సంక్షేమ సంఘం సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పందిళ్లపల్లి పీహెచ్‌సీ పునర్నిర్మాణానికి శ్రీకారం

## రూ. 1.93 కోట్లతో ఆధునిక ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన

**వేటపాలెం సెప్టెంబర్ 29 (క్రైం కౌంటర్):** మండలంలోని పందిళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పునర్నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం ఒంగోలు ఏపీఎంఎస్ఐడీసీ డీఈ వెంకటసుబ్బయ్య, ఏఈ పోతయ్య వైద్యశాల స్థలాన్ని పరిశీలించారు. రూ. 1.93 కోట్ల వ్యయంతో పీహెచ్‌సీ పునర్నిర్మాణ పనులు చేపట్టేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్. విజయకుమార్, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు పోలకం చంద్రశేఖర్, వేటపాలెం మండల టీడీపీ అధ్యక్షులు గుత్తి సీతారామాంజనేయులు, గ్రామ పార్టీ అధ్యక్షులు పేరిసెట్ల బాలచంద్ర, పీఏసీఎస్ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, కొలుకుల బాలసుబ్రమణ్యం, గుత్తి లింగమూర్తి, సామాజికవేత్త చెరుకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పీహెచ్‌సీ పునర్నిర్మాణానికి సహకరిస్తున్న చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, కూటమి నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు



తెలిపారు. పునర్నిర్మాణ పనులు పూర్తయితే పందిళ్లపల్లితో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వారు పేర్కొన్నారు.

# పే స్కేల్ అమలు చేయాలి

## అర్హత ఉన్న వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలి

## తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏల ధర్నా




**వేటపాలెం, సెప్టెంబరు 29 (క్రైం కౌంటర్):** వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయడంతో పాటు అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ వేటపాలెం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు మంగళవారం ధర్నా నిర్వహించారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ వీఆర్ఏల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుంచి సహాయ నిరాకరణ ఉద్యమం కొనసాగిస్తున్నామని వీఆర్ఏలు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరాహార దీక్షల కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయడంతో పాటు అర్హత కలిగిన వారికి ఒకేసారి పదోన్నతులు కల్పించి వీఆర్వోలుగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పదోన్నతి కోటాను 20 శాతం నుంచి 70 శాతానికి పెంచాలని కోరారు.

14 ఏళ్లుగా ఇదే పరిస్థితి

ఈ సందర్భంగా వేటపాలెం మండల వీఆర్ఏల అధ్యక్షుడు దక్కుమల్ల అశోక్ మాట్లాడుతూ తమ కుటుంబాల్లో తరతరాలుగా వీఆర్ఏలుగా పనిచేస్తున్నారని తెలిపారు. తమ తాతల కాలంలో రూ.3 వేల జీతంతో, తండ్రుల కాలంలో రూ.6 వేల జీతంతో విధులు నిర్వహించారని, ప్రస్తుతం తాము రూ.10 వేల జీతంతోనే పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 14 ఏళ్లుగా ఇదే పరిస్థితిలో జీవనం సాగిస్తూ, ఏళ్ల తరబడి వీఆర్ఏలుగానే విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తమ సేవలను గుర్తించి పే స్కేల్ అమలు చేయడంతో పాటు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో వీఆర్ఏలకు పలు సౌకర్యాలతో పాటు అర్హత ఉన్న వారికి వీఆర్వోలుగా పదోన్నతులు కల్పిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా తమ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలు

వీఆర్ఏల సమస్యలపై డిప్యూటీ తహసీల్దార్ డి. శ్రీకాంత్ మాట్లాడుతూ వీఆర్ఏలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తున్నామని, ఇప్పటికే ఈ అంశాలను ఉన్నతాధికారులకు పంపించామని చెప్పారు. తదుపరి కార్యాచరణకు సంబంధించిన వివరాలను త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు అనురాధ, సీహెచ్ ఎబినేజర్, వై. రమేష్, మేరీ, నాగరాజు, నయోమి, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి.

## అధికారులకు కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశం.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట --**పల్నాడు జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా,పారిశుధ్య మిషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల పురోగతిపై పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడంతో పాటు పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.నీటి సరఫరా వ్యవస్థలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామీణ ప్రజలకు మెరుగైన తాగునీరు,పరిశుభ్రమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కృత్తిక శుక్లా స్పష్టం చేశారు.



# ఈబిజీ రాంజీ సామాజిక తనిఖీ ప్రజావేదిక



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు మండలంలో ఈబిజీ రాంజీ 19వ విడత సామాజిక తనిఖీపై ప్రజా విచారణ కార్యక్రమం పెదకూరపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీల సామాజిక తనిఖీలను డోమ పిడి సిద్ధ లింగమూర్తి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లీల, ఫైనాన్స్ మేనేజర్ హిరాలాల్, పివీడి నారాయణ, ఏపీ డీ జే ప్రభాకర్ , ఎస్ఆర్పి తులసి నాయక్ , ఏపీవో కోటమ్మ, జూనియర్ రవికుమార్ భాస్కర్ రెడ్డి, ఈశ్వర్, టెక్నికల్ అసిస్టెంట్లు, జయరాజ్ కంప్యూటర్ ఆపరేటర్ మరియు 20 గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పందిళ్లపల్లి-1లో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం

## చిన్నారుల ఆరోగ్యం, అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు పునాది



**వేటపాలెం, సెప్టెంబర్ 29 (క్రైం కౌంటర్):** వేటపాలెం మండలంలోని పందిళ్లపల్లి-1 అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ ఉత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సజ్జ పుష్పవల్లి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకుని ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆరు సంవత్సరాల లోపు చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణతో పాటు ఆటపాటలు, మానసిక వికాసం, ప్రాథమిక విద్యలో నైపుణ్యాలు పెంపొందుతాయని వివరించారు. ఇంటికి పునాది ఎంత ముఖ్యమో, మనిషి జీవితానికి అంగన్వాడీ కేంద్రం కూడా అంతే ముఖ్యమైన పునాది వంటిదని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న వివిధ సేవలు, వస్తువుల గురించి తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పద్మ, ఆశా వర్కర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# బిన్ బ్యాగ్ విధానంపై పంచాయతీ సిబ్బందికి శిక్షణ.

## ఇంటింటా తడి, పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట -న**రసరావుపేట మండల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారులు, గ్రీన్ అంబాసిడర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సిబ్బందిని నందిగామ గ్రామంలోని ఎస్‌డబ్ల్యూఎంపీసీ షెడ్ వద్దకు తీసుకెళ్లి చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు.

ప్రతి కుటుంబంలో బిన్ బ్యాగ్ విధానాన్ని ఎలా ఏర్పాటు చేసుకోవాలి, ఇంటి వద్ద ఉత్పత్తయ్యే తడి చెత్త,పొడి చెత్తను ఎలా వేరు చేయాలి,వాటిని హరిత రాయబారులకు ఏ విధంగా అందించాలి అనే అంశాలను శిక్షణలో వివరించారు. ఇంటి నుంచే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేయడం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. ప్రతి ఇంటికీ బిన్ బ్యాగ్ విధానంపై అవగాహన కల్పించి, ప్రజల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. హరిత రాయబారులు కూడా ప్రజలకు తడి,పొడి చెత్త వేరు చేసే విధానంపై నిరంతరం అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణకుమారి,డిప్యూటీ ఎంపిడిఓ, ఐటీసీ ప్రతినిధి బుల్లెయ్యతో పాటు పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖలీల్ కు నివాళి అర్పించిన నంబూరు శంకర్రావు



క్రైంకౌంటర్ కూడా పెదకూరపాడు నియోజకవర్గం : క్రోసూరు మండలం పీసపాడు గ్రామానికి చెందిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఖలీల్ మృతి చెందగా వారి భౌతికాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు పెదకూరపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు. ఖలీల్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# దుర్గి లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ అడహల్లి ఆదేశాల మేరకు దుర్గి ఎస్సై శ్రీ బి.గోపాల్ ఆధ్వర్యంలో ఈరోజు దుర్గి మెయిన్ సెంటర్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీ బి.గోపాల్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తదితర ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని,పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించరాదని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ,వేగ నియంత్రణతో, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వాహనాలు నడపాలని ఆటో డ్రైవర్లకు సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎస్సై బి.గోపాల్ తెలిపారు.

# యోహాను కుటుంబాన్ని ఆదుకున్న తెలుగుదేశం పార్టీ



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పార్టీ ఏర్పడిన నుండి తెలుగుదేశం పార్టీకి విధేయతగా ఉంటూ మండలంలోనే తెలుగుదేశం పార్టీకి బలమైన ఎస్సీ సామాజిక వర్గంగా ఉంటున్న పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన నాయకులు పాటిబండ్ల యోహాను కుటుంబం రాజకీయంగా,ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నది.ఈ మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రత్యేక చొరవ తీసుకొని ఆ కుటుంబాన్ని ఆర్థికంగా మంగళవారం నాయకులంతా కలిసి ఐదు లక్షల 50 వేల రూపాయలను యోహానుకు ఇవ్వటం జరిగింది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ పెదకూరపాడు శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ లక్ష రూపాయలు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదినేని సుబ్బయ్య 50,000, జిల్లా పార్టీ కార్యదర్శి సీనియర్ నాయకులు అర్తిమళ్ళ రమేష్, దాసరి రాంబాబు, ఆంద్ర ప్రసాద్, బాలనేని చక్రి, ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు చైర్ పర్సన్ ఎటుకూరి రత్నకుమార్, గుడిపూడి చినరాజు, సీనియర్ నాయకులు మాదినేని వెంకట సత్యనారాయణ, జలాలపురం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ సరిపూడి గోపి, కృష్ణమనేని చిన్న, పొట్టి నాగమల్లేశ్వరరావు వీరందరూ 25 వేల రూపాయలు మరియు గల్లా శివ నాగరాజు 20వేలు, వడ్లమూడి అప్పారావు 20000 వేలు, యువగలం నాయకులు ఏటుకురి సురేష్ 20000 వేలు, ఇంకా ఎలాగా ఐశ్వరరావ్ 10000 వేటూరి గంగ 10000, పాటిబండ్ల బాలయ్య 10000, బాల రమేష్ 10000 మండల సీనియర్ నాయకులు గోపాలరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ గల్లా బాబు తదితరులు పాల్గొన్నారు.

# రెండు పంచాయతీల నుంచి పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు

## ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలతో అధికారుల సమావేశం

వేటపాలెం, సెప్టెంబరు 29 (క్రైమ్ కౌంటర్):ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి వేటపాలెం మండలంలోని పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలతో మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వివరాలను అధికారులు వెల్లడించారు.

పోలింగ్ కేంద్రాల వివరాల ప్రచురణపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో అర్జీల రూపంలో సమర్పించాలని ఎంపీడీవో పి. రాజారావు సూచించారు. ఇప్పటివరకు పోలింగ్ కేంద్రాలకు సంబంధించి దేశాయిపేట, చల్లారెడ్డిపాలెం పంచాయతీల నుంచి రెండు అభ్యంతరాలు వచ్చినట్లు తెలిపారు. వాటిని నిబంధనల మేరకు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత వర్గాల నుంచి వచ్చే సూచనలు, అభ్యంతరాలను పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో జున్ను మరియమ్మ, డిప్యూటీ ఎంపీడీవో టి. వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






# ఏపీ టీడబ్ల్యూఆర్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్‌గా ఆంజనేయులు నాయక్, వైస్ చైర్మన్‌గా వెంకాయమ్మ ఏకగ్రీవం

## పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా: నూతన చైర్మన్ ఆంజనేయులు నాయక్



బెల్లంకొండ:)( క్రైమ్ కౌంటర్ )(నాయక్)రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎస్ఎంసి ఎన్నికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ నివాస పాఠశాల నూతన ఎస్ఎంసి చైర్మన్‌గా ఆంజనేయులు నాయక్, వైస్ చైర్మన్‌గా వెంకాయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ అధికారికంగావివరాలను వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన పారదర్శక నిబంధనల ప్రకారం విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో అత్యంత ప్రజాస్వామ్యబద్ధంగా ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నూతన మార్గదర్శకాలకు అనుగుణంగానే ఎస్ఎంసి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం కమిటీలో 75 శాతం సభ్యులను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచే ఎంపిక చేశామని, మిగిలిన 25 శాతం స్థానాల్లో విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులు మరియు స్థానిక ప్రతినిధులకు అవకాశం కల్పించినట్లు వివరించారు. ఈ కమిటీ సభ్యులందరి ఏకాభిప్రాయంతో చైర్మన్, వైస్ చైర్మన్ల పదవులను ఏకగ్రీవంగా భర్తీ చేయడం జరిగిందన్నారు.

**పాఠశాల ప్రగతికి పాటుపడతాం: చైర్మన్ ఆంజనేయులు నాయక్**

ఎస్ఎంసి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు, మౌలిక వసతుల కల్పనకు తమ కమిటీ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం సక్రమంగా అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల ప్రగతి కోసం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందంతో కలిసి సమన్వయంతో పనిచేస్తామని ఈ సందర్భంగా ఆంజనేయులు నాయక్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# పల్లె పండుగ 3.0'తో గ్రామీణాభివృద్ధికి సరికొత్త ఊపు.

## రాష్ట్రవ్యాప్తంగా 11,085 కోట్ల పనులు. నరసరావుపేట నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు కేటాయింపు. పల్లెటూర్లకి మహర్దశ.

క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట-ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన,ఉపాధి అవకాశాల పెంపు మరియు సమగ్ర గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'పల్లె పండుగ 3.0' కార్యక్రమాన్ని చేపట్టింది.నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని రామపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మూడో విడత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ?11,085 కోట్ల భారీ అంచనా వ్యయంతో ఈ విడత పనులను ప్రభుత్వం ప్రారంభించనుంది.కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు ?5,391 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ?5,694 కోట్ల నిధులు కేటాయించనుండగా; వీటికి తోడు వి బి - గ్రామ్ జి , గ్లోబల్ హార్టికల్చర్ హబ్, నాబార్డ్,ఎస్ఏఎస్ సిఐ తదితర పథకాలు, వనరులను కూడా అనుసంధానం చేస్తున్నారు.ఈ ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో ?7,550 కోట్లతో 9,500 కి.మీ.మేర బీటీ రోడ్లు,?2,700 కోట్లతో 6,000 కి.మీ. మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.అలాగే పాడి రైతులకు చేయూతగా ?300 కోట్లతో 22,000 మినీ గోకులాలు,?225 కోట్లతో 50,000 ఎకరాల్లో ఉద్యాన పంటల విస్తరణ, పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు ?110 కోట్లతో 1,000 కి.మీ.మేర మ్యాజిక్ డ్రైన్లు,?200 కోట్ల వ్యయంతో గ్రామ పంచాయతీ భవనాలు,బస్ షెల్టర్లు,రచ్చబండల నిర్మాణ పనులను పూర్తి చేయనున్నారు.ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గానికి కూడా గణనీయమైన నిధులు 10 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు.గతంలో 'పల్లె పండుగ-1' కింద ?10.44 కోట్లు(2024),పల్లె పండుగ-2' కింద ?24.83 కోట్లు (2025)వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టగా, ప్రస్తుత 'పల్లె పండుగ-3' (2026) కింద నియోజకవర్గానికి మరో ?10 కోట్ల నిధులు మంజూరయ్యాయి. నరసరావుపేట నియోజకవర్గానికి,మరియు రెండు మండలాలకు విడుదలైన నిధుల కేటాయింపులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మీడియాకు వివరించారు.ఇందులో భాగంగా స్థానిక శ్రీనివాస గిరిజన కాలనీకి ?20 లక్షలు,కోడెల శివప్రసాద్ రావు కాలనీకి ?20 లక్షలు కలిపి మొత్తం ?40 లక్షల రూపాయలు తో శంకుస్థాపన చేయడం జరిగింది.అత్యవసర మౌలిక వసతులు, రహదారులు,డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు,పిడి ద్వామా సిద్ధలింగమూర్తి, యల్ల మంద గ్రామ సర్పంచ్ యరమాసా ఆంజనేయులు,కడియాల రమేష్,కడియాల తాండవ కృష్ణ,మండల పార్టీ ప్రెసిడెంట్ విశ్వేశ్వరరావు,రాంగిశెట్టి రామకృష్ణ,మన్నెం షరీఫ్, మండల పరిషత్ అధికారులు,పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది పంచాయతీరాజ్ అధికారులు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.



# 10 నెలలుగా పెద్దపులి సంచారం.. భయాందోళనలో పోలవరం ఏజెన్సీ వాసులు

సెప్టెంబర్ 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):పోలవరం జిల్లా, సెప్టెంబర్ 29: జిల్లాలోని దేవీపట్నం మండలం ఇందుకూరు రేంజ్‌లో పెద్దపులి సచారం తీవ్ర కలకలం రేపుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో దాదాపు 10 నెలలుగా పెద్దపులి సంచారం కొనసాగుతోంది. నెలకోట-రామదుర్గం మార్గంలోని పోలవరం ప్రాజెక్టు టన్నెల్ వద్ద పులి కదలికలను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో రామదుర్గం కొండపైకి భక్తులు రావొద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. పూడిపల్లి, గొందూరు, పోచమ్మ గండి, రామదుర్గం, నెలకోట, చిన్నారిగండి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో ఇందుకూరు రేంజ్‌లో అడవి పంది పిల్లను పెద్దపులి చంపేసింది. ఫోక్స్‌పేట రేంజ్‌లో 6 పశువులపై దాడుల తర్వాత ఇందుకూరు రేంజ్‌లోకి ప్రవేశించింది. పులి సంచారంతో గిరిజన గ్రామాల్లోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2".Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 281 ప్రకాశం, బుధవారం 30- 09 - 2026 పేజీలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జిలు
- నియోజక వర్గ ఇన్‌చార్జిలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## పల్లె పండుగకు తరలివెళ్లే ప్రతి ఒక్కరికీ భోజనం



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి**,ఉదయగిరి పల్లె పండుగ కార్యక్రమానికి కావలి నియోజకవర్గం నుంచి తరలివెళ్తున్న ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి గారి ఆధ్వర్యంలో భోజన వసతులు ఏర్పాటు చేశారు.వేలాది మంది సభకు తరలివెళ్తున్న నేపథ్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరికీ భోజనం అందేలా ఏర్పాట్లు పూర్తి చేశారు.పల్లె పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా కావలి నియోజకవర్గంలో ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

### హాజరైన మాజీమంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి**,పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా, వలేటివారిపాలెం గ్రామంలో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు టిడిపి సీనియర్ నాయకులు, మాజీమంత్రి దేవినేనిఉమామహేశ్వరరావు , ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుమంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో మెయిన్ రోడ్డు నుంచి సచివాలయం వరకు రూ20 లక్షలతో ఈ రోడ్డును నిర్మించబోతున్నారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ.పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా కందుకూరు నియోజకవర్గంలో 131 పనులకు 26.58 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. కందుకూరు మండలంలో 22 పనులకు 6.46 కోట్లు, వలేటివారిపాలెం మండలంలో 32 పనులకు 5.05 కోట్లు, లింగసముద్రం మండలంలో 36 పనులకు 7.69 కోట్లు, గుడ్లూరు మండలంలో 25 పనులకు 4.52 కోట్లు, ఉలవపాడు మండలంలో 16 పనులకు 2.85 కోట్లు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, వలేటి నరసింహం, గుత్తా మహేశ్వరరావు, తిరుపతయ్య, మధు, కొండయ్య, అంజయ్య, తిరుపతిస్వామి, బూదాల మనోజ్, మాజీ సర్పంచ్ సాదు శ్రీలత, బత్తుల సుబ్బారావు నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఐఎస్ఎఫ్ సిబ్బందిపై హెడ్ కానిస్టేబుల్ కాల్పులు.. నలుగురి మృతి

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:** జమ్మూకశ్మీర్‌లోని కథువాలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(సీఐఎస్ఎఫ్)కు చెందిన హెడ్ కానిస్టేబుల్ అబ్దేష్ కుమార్ తన సహచరులపై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో నలుగురు సీఐఎస్ఎఫ్ సిబ్బంది మృతి చెందారు. ఓ వాగ్వాదం ఈ ఘటనకు దారితీసినట్టు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, దర్యాప్తు చేపట్టారు. అలాగే ఈ ఘటనపై సీఐఎస్ఎఫ్ కూడా విచారణ చేపట్టింది. కథువాలోని సేవా 2 హైడల్ ప్రాజెక్ట్ వద్ద సీఐఎస్ఎఫ్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంప్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ అబ్దేష్ కుమార్‌కు సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఒక్కసారిగా అతడు ఏకే-47తో కాల్పులు జరపడం ప్రారంభించాడు. మృతి చెందినవారిలో అసిస్టెంట్ కమాండ్ లెవల్ ఆఫీసర్ అంకిత్ కుమార్ పాండే కూడా ఉన్నారు. అలాగే ఎస్ఐ లక్ష్మణ్ సింగ్, సీటీ సంజయ్ కుమార్, సీటీ మహమ్మద్ రఫీ కాల్పుల్లో మరణించారు.

# ఆ కుటుంబానికి అండగా ఉంటాం

### - కాకుమాను రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన జగన్
### - కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా



**ఒంగోలు, క్రైం కౌంటర్ అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఒంగోలులో పర్యటించారు. ఇటీవల మృతిచెందిన వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ లిడ్‌క్యాప్ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఒంగోలులోని క్లౌపేటలో ఉన్న కాకుమాను రాజశేఖర్ నివాసానికి వెళ్లిన జగన్.. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి సానుభూతి తెలిపారు. రాజశేఖర్ మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. వైఎస్సార్‌సీపీ కోసం కాకుమాను రాజశేఖర్ అందించిన సేవలను జగన్ గుర్తుచేసుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో ఆయన పోషించిన పాత్రను ప్రస్తావిస్తూ, రాజశేఖర్ మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. రాజశేఖర్ మృతి నేపథ్యంలో జగన్ గతంలోనూ సంతాపం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రాజశేఖర్ కుటుంబం ఒంటరిది కాదని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడిన జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణమయ్యారు.



# ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

### - ముగ్గురికి తీవ్ర గాయాలు




**సింగరాయకొండ, క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)** ప్రకాశం జిల్లా సింగరాయకొండ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిపై ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో కారులో మొత్తం ఐదుగురు ప్రయాణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులు చిత్తూరు జిల్లా తిరుపతికి చెందినవారిగా గుర్తించారు. తిరుపతి నుంచి విజయవాడకు వెళ్తుండగా సింగరాయకొండ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదంలో కారులో వెనుక భాగంలో కూర్చున్న ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, 108 సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జు కావడంతో అందులో ఇరుక్కుపోయిన మృతదేహాలను పోలీసులు తీవ్రంగా శ్రమించి బయటకు తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు, లారీ రహదారిపై ఏ పరిస్థితుల్లో నిలిపి ఉంచారనే అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## టంగుటూరు మండలం శివపురంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి డివిబిస్వామి



**ఒంగోలు క్రైమ్‌కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు**,పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా కొండపి నియోజకవర్గంలో రూ. 24.2 కోట్లతో 13 కనెక్టివిటీ రోడ్లు నిర్మిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా టంగుటూరు మండలం శివపురంలో చీం 16 నుండి నాయుడుపాలెం రోడ్డు వరకు వయా శివపురం మీదుగా రూ.1 కోటి 95 లక్షలతో నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణానికి మంగళవారం నాడు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూపల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా కొండపి నియోజకవర్గంలో రూ. 24.2 కోట్లతో 13 కనెక్టివిటీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో (2018 ఫిబ్రవరిలో) ఏషియన్ బ్యాంకు నుంచి పనులు తీసుకొచ్చామని, కానీ గత వైసీపీ అసమర్థ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆ ప్రాంత ప్రజలు రోడ్ల నిర్మాణానికి నోచుకోలేదన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారాంలోకి వచ్చాక మళ్లీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా రాష్ట్రంలో రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి డా. స్వామి తెలిపారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ లకు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పోలవరం తొలిదశకు మరో 4,300 కోట్లు అవసరం!

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:** పోలవరం ప్రాజెక్టు తొలి దశ పనుల పూర్తికి ఇంకో 4,300.90 కోట్లు అవసరమని రాష్ట్ర జల వనరుల శాఖ తెలిపింది. 41.15 మీటర్ల కాంటూరులో సివిల్ వర్క్స్ 90 శాతం, భూసేకరణ, సహాయ పునరావాసం పనులు 95 శాతం, నిర్వాసితుల తరలింపు 52 శాతం పూర్తయినట్లు పేర్కొంది. సీఎం చంద్రబాబు బుధవారం అన్ని ప్రాధాన్య సాగునీటి ప్రాజెక్టులతో పాటు మధ్య, చిన్న తరహా పథకాలపైనా సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో జలవనరుల శాఖ ముఖ్యమంత్రి కార్యాలయాని(సీఎంవో)కి పనుల పురోగతిపై నివేదిక సమర్పించింది. అందులో పోలవరం పనుల గురించి విశదీకరించింది. ఎర్త్ కం రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం వద్ద గ్యాప్-1 పనులు 50 శాతం (6.43 లక్షల క్యూబిక్ మీటర్లు) గ్యాప్-2 పనులు 44 శాతం (34.26 లక్షల క్యూబిక్ మీటర్లు) పూర్తయ్యాయి. ఈ పనులు వచ్చే మార్చి 31 నాటికి పూర్తవుతాయని జల వనరుల శాఖ తెలిపింది. ప్రాజెక్టు పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులోనూ ప్రగతి ఓవరాల్‌గా 78 శాతం ఉందని.. సివిల్‌వర్క్స్‌కు 88 శాతం, భూసేకరణ, సహాయ పునరావాసానికి 64.3 శాతం స్పష్టం చేసింది

# కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యాటక వైభవానికి నన్న జశ్వంత్ లఘుచిత్రం

## రాష్ట్రస్థాయి పోటీలో విద్యార్థి ప్రతిభకు గుర్తింపు
## మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా పురస్కారం
## యువ టూరిజం క్లబ్ ప్రోత్సాహంతో పోటీలో విజయం
## నన్న జశ్వంత్‌ను అభినందించిన కలెక్టర్ హరిత








**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 29**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతను లఘుచిత్రం ద్వారా పరిచయం చేసిన కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి నన్న జశ్వంత్ రాష్ట్రస్థాయి పోటీలో బహుమతి సాధించాడు. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యాటక అంశాల పోటీల్లో జశ్వంత్ రూపొందించిన లఘుచిత్రం బహుమతికి ఎంపికైంది. హైదరాబాద్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా జశ్వంత్ పురస్కారం అందుకున్నాడు.

**హీరాపూర్ విద్యార్థి ప్రతిభ**

సిర్పూర్(టి) మండలం హీరాపూర్ గ్రామానికి చెందిన నన్న గణేష్--వనజ దంపతుల కుమారుడు జశ్వంత్. కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. పర్యాటక శాఖ నిర్వహిస్తున్న పోటీల సమాచారం తెలుసుకున్న జశ్వంత్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై దృష్టి సారించాడు. ఆయా ప్రాంతాల ప్రత్యేకత, ప్రకృతి అందాలు, పర్యాటక ప్రాధాన్యాన్ని దృశ్యరూపంలో చూపించేలా లఘుచిత్రాన్ని రూపొందించి పోటీకి పంపించాడు. రాష్ట్రస్థాయిలో వచ్చిన లఘుచిత్రాలను పరిశీలించిన అనంతరం జశ్వంత్ రూపొందించిన చిత్రం బహుమతికి ఎంపికైంది. దీంతో హీరాపూర్‌కు చెందిన విద్యార్థి ప్రతిభకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది.

**పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతను దృశ్యరూపంలో..**

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించే వారికి వాటి ప్రత్యేకతను పరిచయం చేసేలా జశ్వంత్ లఘుచిత్రాన్ని రూపొందించాడు. ప్రకృతి అందాలు, ప్రాంతాల విశిష్టత, పర్యాటక ప్రాధాన్యాన్ని చిత్రీకరణలో పొందుపరిచాడు. తనకు తెలిసిన ప్రాంతాలపై ఉన్న అవగాహనను సృజనాత్మకతతో మేళవించి లఘుచిత్రాన్ని రూపొందించడం పోటీలో ప్రత్యేకంగా నిలిచింది. విద్యార్థులలో స్థానిక పర్యాటక ప్రాంతాలపై ఆసక్తి పెంచడం, వాటి విశిష్టతను ఇతరులకు పరిచయం చేయడం, సృజనాత్మక ఆలోచనలకు వేదిక కల్పించడం లక్ష్యంగా నిర్వహించిన పోటీలో జశ్వంత్ తన ప్రతిభను చాటాడు.

**యువ టూరిజం క్లబ్ ప్రోత్సాహం**

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని యువ టూరిజం క్లబ్ విద్యార్థులను పర్యాటక రంగంపై ఆసక్తి చూపేలా ప్రోత్సహిస్తోంది. స్థానిక పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించడంతోపాటు వివిధ పోటీల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. ఈ క్రమంలో జశ్వంత్ ఆసక్తిని గుర్తించిన యువ టూరిజం క్లబ్ కో–ఆర్డినేటర్ డా.వి. దేవేందర్ అతడిని పోటీలో పాల్గొనేలా ప్రోత్సహించారు. లఘుచిత్రం రూపొందించే సమయంలో అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. కళాశాల నుంచి లభించిన ప్రోత్సాహంతో జశ్వంత్ పోటీలో పాల్గొని రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించాడు.

**మంత్రి చేతుల మీదుగా పురస్కారం**

హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జశ్వంత్‌కు రాష్ట్రస్థాయి బహుమతిని అందజేశారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను లఘుచిత్రం ద్వారా పరిచయం చేసిన విద్యార్థిని అభినందించారు. రాష్ట్రస్థాయి వేదికపై పురస్కారం అందుకోవడం పట్ల జశ్వంత్ ఆనందం వ్యక్తం చేశాడు. పోటీలో పాల్గొనేలా ప్రోత్సహించిన కళాశాల అధ్యాపకులు, యువ టూరిజం క్లబ్ కో–ఆర్డినేటర్ డా.వి. దేవేందర్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

**కలెక్టర్ హరిత అభినందనలు**

రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించిన జశ్వంత్, యువ టూరిజం క్లబ్ కో–ఆర్డినేటర్ డా.వి. దేవేందర్‌ను సోమవారం కలెక్టర్ హరిత, డిప్యూటీ కలెక్టర్ జేసింత్ జోయల్ అభినందించారు. విద్యార్థి ప్రతిభను ప్రశంసించారు. చదువుతోపాటు తమలోని సృజనాత్మక ప్రతిభను గుర్తించి వివిధ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అంశంగా తీసుకుని లఘుచిత్రం రూపొందించి రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**కళాశాల వర్గాల అభినందనలు**

జశ్వంత్ సాధించినరాష్ట్రస్థాయి బహుమతిపై కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. యువ టూరిజం క్లబ్ ద్వారా విద్యార్థులకు పర్యాటక ప్రాంతాలపై మరింత అవగాహన కల్పించడంతోపాటు ఇలాంటి పోటీల్లో పాల్గొనే అవకాశాలను కల్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

**హీరాపూర్ నుంచి రాష్ట్రస్థాయి గుర్తింపు**

హీరాపూర్ గ్రామానికి చెందిన జశ్వంత్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై రూపొందించిన లఘుచిత్రంతో రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించడం ప్రత్యేకతగా నిలిచింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయి వేదికపై ప్రతిభను చాటాడు. జశ్వంత్ సాధించిన ఈ గుర్తింపుతో తల్లిదండ్రులు నన్న గణేష్, వనజతోపాటు హీరాపూర్ గ్రామస్థులు, కళాశాల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# కృష్ణా జలాలనుకందుకూరుకుతరలించండి

## సీఎం, డిప్యూటీ సీఎంకు ఎమ్మెల్యే ఇంటూరి విజ్ఞప్తి



**నెల్లూరు కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,**వెలుగొండ ప్రాజెక్టు నుంచి కృష్ణా జలాలను కందుకూరు నియోజకవర్గానికి తరలిస్తేసాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రభుత్వ పెద్దలకు విన్నవించారు. నెల్లూరు జిల్లాలోనిఉ దయగిరి నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఉపముఖ్యమశీత్రి పవన్ కళ్యాణ్లకు రిప్రజెంటేషన్ ఇచ్చారు. అన్ని చెరువులు నింపేలా.!

నియోజకవర్గంలోని వలేటివారిపాలెం, లింగసముద్రం, కందుకూరు మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించేందుకు సహకరించాలని ముఖ్యమంత్రికు ఆయన వినతి పత్రంను అంద జేశారు. వెలిగొండ తూర్పు కాలువ 103 వ కిలోమీటరు నుంచి ప్రత్యేక కాలువ ద్వారా మూడు మండలాల్లోని చెరువులను కృష్ణా జలాలతో నింపాలని కోరారు. వెలిగొండ తూర్పు కాలువ నుంచి సుమారు 100 కిలోమీటర్ల దూరం ప్రత్యేక కాలువ ఏర్పాటు చేసి, ఆ మధ్యలో ఇరువైపులా చెరువులకు నీటిని మళ్లించేలా చూడాలన్నారు. పాలేరు, మన్నేరు మధ్య ప్రాంతంలోని అన్ని చెరువులకు నీరు అందించగలిగితే శాశ్వతంగా సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. వలేటివారిపాలెం మండలం మొదలుకొని కందుకూరు మండలంలోని పలుకూరు చెరువువరకు కృష్ణా నీళ్లు పారించేలా సర్వే చేయించి, నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రినిఅభ్యర్థించారు.

రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా..

వెలిగొండ ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు రిజర్వాయర్ కు పూర్తిస్థాయిలో నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే నాగేశ్వరరావు మెమొరాండం అందజేశారు. వెలుగొండ ప్రాజెక్టు తూర్పు కాలువ ద్వారా 129 వ కిలోమీటర్ నుంచి ప్రత్యేక కాలువ ద్వారా రాళ్లపాడుకు 1.7 టీఎంసీల నీటి విడుదల కోసం గతంలో జీవో ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అది కార్యరూపం దాల్చితే సుమారు 25 వేల ఎకరాలకు సాగునీటితోపాటు వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు మండలాలకు తాగునీరు అందుతుందని వివరించారు. భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని పవన్ కళ్యాణ్ కు ఆయన విజ్ఞప్తి చేశారు.

మరోవైపు సభ వేదికపై ముఖ్యమంత్రి ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలను తీసుకుంటుందని ప్రకటించారు. అంతకుముందు హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

# జూనియర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

## అడ్మిషన్లు, ఉత్తీర్ణత శాతం పెంపునకు సమష్టి కృషి
## మార్కాపురం జిల్లా ఆర్ఐఓ స్వరూప రాణి





**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** జూనియర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని మార్కాపురం జిల్లా ఆర్ఐఓడడి ఐ ఈ ఓ (ప్రాంతీయ పర్యవేక్షణ అధికారిణి ) స్వరూప రాణి సూచించారు. మంగళవారం మార్కాపురం పట్టణంలోని పలు జూనియర్ కళాశాలలను ఆమె తనిఖీ చేశారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లు, తరగతుల నిర్వహణ, ల్యాబ్‌లు, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. 2027 మార్చిలో జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు.విద్యార్థినులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని, విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించాలని ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులకు సూచించారు. ఇంటర్ బోర్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.నూతన మార్కాపురం జిల్లాలో ఇంటర్ విద్యను బలోపేతం చేసే దిశగా అడ్మిషన్ల సంఖ్యను పెంచడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరిచేందుకు యాజమాన్యాలు, అధ్యాపకులు సమష్టిగా కృషి చేయాలని స్వరూప రాణి అన్నారు. ఆమె వెంట పెద్దారవీడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కర్రా సుబ్బారెడ్డి, ఎన్.సి. కిషోర్ తదితరులు ఉన్నారు..వివరాల కోసం మార్కాపురం జిల్లా ఆర్ ఐ ఓ కార్యాలయం 9392622758 నందు సంప్రదించ వచ్చని తెలిపారు....

# పెద్దవడుగూరు మండలంలో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు..!

**పెద్దవడుగూరు, సెప్టెంబర్ క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల వ్యాప్తంగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసి) ఎన్నికలు మంగళవారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మండలంలోని మొత్తం 46 పాఠశాలల్లోనూ ఈ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది.పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించే ఈ ఎన్నికల పట్ల స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని, పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి నిబద్ధతతో పాటుపడే సమర్థులైన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.మండల విద్యాశాఖ అధికారుల సమగ్ర పర్యవేక్షణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్పీ సిబ్బంది మరియు సీఆర్టీల సమన్వయంతో ఈ ఎన్నికలు ఎక్కడా ఎలాంటి లోపాలకు తావులేకుండా పక్కాగా నిర్వహించబడ్డాయి. అలాగే, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా



ముగిసేందుకు స్థానిక పోలీసు యంత్రాంగం అందించిన తగిన సహకారం ఎంతో కీలకమని అధికారులు తెలిపారు. ఎంపికైన నూతన కమిటీ సభ్యులు పాఠశాలల ప్రగతికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు శ్రద్ధతో పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులు ఆకాంక్షించారు.

# కోర్ హెచ్ఐవీ ప్రివెన్షన్ యూనిట్ ప్రారంభోత్సవం




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** కుప్పం పట్టణంలో కోర్ -- హెచ్ఐవి ప్రివెన్షన్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలోఎం ఎల్ సి, ప్రభుత్వ విప్, కుప్పం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ హెచ్ఐవి నివారణ, అవగాహన ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# యువత భవితకు భరోసా కార్యక్రమం





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "యువత భవితకు భరోసా" కార్యక్రమం ద్వారా రాష్ట్ర యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయం అని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కుప్పం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు .యువతకు అవసరమైన నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పిస్తూ, వారి ప్రతిభకు సరైన దిశానిర్దేశం చేసే ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందనీ చెప్పారు. రాష్ట్ర యువత తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్లకు ప్రత్యేక ధన్యవాదాలను తెలియ జేశారు నేటి యువతే రేపటి రాష్ట్ర భవిష్యత్తు. వారి నైపుణ్యాలకు తగిన అవకాశాలు కల్పించి, వారు తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేయడమే మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి



**సింగరాయకొండ క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** ట్రాఫిక్ నిబంధనలు పాటించని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడిపిన వారికి వాహన చోదకులకు పోలీస్ లు ఇరవై వేల రూపాయలు జరిమానా విధించారు. జాతీయ రహదారి 16 పై వాహనాలు నడిపే వాహన దారులు నిబంధనలను పాటించాలని తగిన పత్రాలు, భీమా చెల్లింపు రసీదులు దగ్గర ఉంచుకోవాలని ఎస్ఐ సుధీర్ పిలుపు ఇచ్చారు. నిబంధనలను అతిక్రమించిన వాహన దారులు చోదకులకు నిబంధనల ప్రకారం అధిక జరిమానా విధించడం జరుగుతుందని పోలీస్ లు హెచ్చరించారు. ప్రాణం విలువ తెలుసుకుని వాహనాలను నడపాలని పోలీస్ కోరారు. అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదకరం గా భావించి ద్విచక్ర వాహన దారులు రోడ్డు పై వాహనాలు నడిపే సమయం లో హెల్మెట్ ధరించాలని పోలీస్లు కోరారు. నిర్లక్ష్యంగా సరయిన పత్రాలు లేని ఆటో నడుపుతున్న రెండు అటో లకు ఇరవై వేల రూపాయలను అపరాధ రుసుం విధించామని ఆయన చెప్పారు.

# వైయస్ జగన్ ఒంగోలు పర్యటన

**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా.....** వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ లిడ్‌క్యాప్ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన వైయస్ జగన్ ..కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా!

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఒంగోలులో పర్యటించారు.

ఒంగోలు క్లౌ పేటలోని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ లిడ్‌క్యాప్ ఛైర్మన్ దివంగత కాకుమాను రాజశేఖర్ నివాసానికి వెళ్లిన శ్రీ వైయస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కాకుమాను రాజశేఖర్ మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన శ్రీ వైయస్ జగన్,





ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు.

కాకుమాను రాజశేఖర్ పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా శ్రీ వైయస్ జగన్ గుర్తుచేసుకున్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో, అంకితభావంతో ఆయన పనిచేశారని పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.

రాజశేఖర్ కుటుంబం ఒంటరిది కాదని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని శ్రీ వైయస్ జగన్ భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడి, వారికి ధైర్యం చెప్పిన అనంతరం వైయస్ జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణమయ్యారు.....

# స్వచ్ఛతే మన బాధ్యత -- స్వచ్ఛతా హీ సేవా--2026లో భాగంగా స్వచ్ఛతా ర్యాలీ

**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "స్వచ్ఛతా హీ సేవా--2026" కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 15వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు వివిధ స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కందుకూరు--×× వేలం కేంద్రం కార్యాలయ ప్రాంగణం నుండి పామూరు సర్కిల్ వరకు మంగళవారంస్వచ్ఛతా అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో పొగాకు బోర్డు కార్యాలయ సిబ్బంది, పొగాకు కొనుగోలుదారులు పొగాకు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా నినాదాలు మరియు అవగాహన సందేశాల ద్వారా ప్రజలకు తెలియజేశారు.స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ప్రాంగణాలు, వేలం కేంద్రం పరిసర ప్రాంతాలు ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, వ్యర్థాల తొలగింపు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను సరైన విధంగా వేరు చేసి నిర్వహించడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పొగాకు రైతులు సంబంధిత వర్గాల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన వ్యవసాయ క్షేత్రాలు మరియు పరిశు




భ్రమైన వేలం కేంద్రాల దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ఒక రోజు లేదా ఒక కార్యక్రమానికి పరిమితం కాకుండా నిరంతర సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు."స్వచ్ఛత మన బాధ్యత -- పరిశుభ్రమైన పరిసరాలు మనందరి హక్కు" అనే సందేశంతో స్వచ్ఛతా హీ సేవా--2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పదవి కాలం ముగిసినా ప్రజా సేవలో నిమగ్నం అవ్వండి! వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్




**గుడ్లూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** మండల వైయస్ఆర్ సీపీ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం జరిగింది. మాజీ శాసన సభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూస్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతీ గ్రామం నుండి పోటీ చేయాలని, మీ వెంట మేముంటామని అన్నారు.ఎలక్షన్ కౌంటింగ్ మొదలైనప్పుడు గుడ్లూరు మండలం లెక్కింపుకు వచ్చినప్పుడు కూటమి నాయకులలో భయం మొదలవుతుంది.ఎందుకంటే గుడ్లూరు మండలం వైయస్సార్సీపి గుండె అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మనం మోసపోయాం అని ప్రజలు అనుకుంటున్నారు చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయరు, కన్ఫ్యూజన్ రాజకీయాలు చేయొద్దు రేపు జరగబోయే ఎలక్షన్ మీది... గెలవాల్సింది మీరు.. ఈ బుర్రా మధుసూదన్ యాదవ్ మీకు అండగా ఉంటానని తెలియ చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు దోచుకో.. దాచుకో.. పంచుకో ..అనే విధానంలోనే ఉన్నారని అన్నారు. జగనన్న అభిమానించే ప్రతి అభిమాని నాకు అభిమానే అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిందిగా కోరుతున్నాను. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతీ కార్యకర్త వెంట మేముంటామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ గ్రామంలో పార్టీ తరుపున పోటీ చేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాలలో మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ పాలనను ప్రజలకు తెలియజేస్తూ, నేడు కూటమి ప్రభుత్వం చేసిన అరాచక పాలనను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ స్థానిక సంస్థల గెలుపు రేపు కందుకూరు నియోజకవర్గ నా గెలుపుకు పునాది అని అన్నారు. అనంతరం ఇటు వలె ఎంపిపి గా పనిచేసి పదవి కాలం పూర్తయిన సందర్భంగా గుడ్లూరు ఎంపీపీ పులి రమేష్ గారిని,కో ఆప్షన్ సభ్యులు షేక్ రషీద్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది.అలాగే వైయస్సార్సీపి పార్టీ గుర్తింపు కార్డులను నాయకులకు కార్యకర్తలకు అందజేశారు.ఈకార్యక్రమంలో గుడ్లూరు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లె పండుగ సభకు భారీగా తరలివెళ్లిన కూటమి పార్టీల శ్రేణులు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించగా ఆ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఎమ్మెల్యే లిశ్రీఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుంచి వేలాదిగా జనం బయలుదేరి వెళ్లారు. సుమారు 200 బస్సులు, 150కి పైగా కార్లలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు.వలేటివారిపాలెంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులు జెండా ఊపడంతో బస్సులు బయలుదేరాయి.కందుకూరు పట్టణం సహా 5 మండలాల నుంచి యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మధ్యలో మాలకొండ దేవస్థానం సమీపంలోని రాజుగారి కొష్టాలు వద్ద ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వేలాదిమందికి భోజన వసతి ఏర్పాటు చేశారు. అనంతరం బస్సులు, కార్లు ర్యాలీగా రామాపురం చేరుకోగా అక్కడి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు ఎం. శ్రావణిరెడ్డి, ఏఎంసీ



చైర్మన్ రాయపాటి సుభాషిని శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పూరిమిట్ల గురునాథం, జనిగర్ల నాగరాజు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ మరియు వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు అంగరంగ వైభవంగా మున్సిపాలిటీ 150 ఏళ్ల వేడుకలు

## కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే జనార్దన్, తేజస్విని పిలుపు



**ఒంగోలు క్రైంకౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,** చారిత్రక నగరమైన ఒంగోలు విశిష్టతను చాటిచెప్పే సమయం సమీపించింది. నాలుగు నెలలుగా విడతలవారీగా సాగుతున్న సంబరాలు ఏకమై అంబరాన్ని అంటే గడియ ఆసన్నమైంది. ఒంగోలు మున్సిపాలిటీ శతాబ్దిన్నర వేడుకల నిర్వహణకు నగరం సర్వసన్నద్ధమయింది. సరిగ్గా 150 ఏళ్ల క్రితం పురుడు పోసుకున్న మున్సిపాలిటీ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రయాణంలో సాధించిన మైలురాళ్లను ఘనంగా తెలియజేస్తూ, త్యాగానికీ పౌరుషానికీ ప్రతిభకు ప్రతీకలుగా నిలిచిన వారిని స్మరించుకుంటూ, నగర కీర్తిని సగర్వంగా చాటి చెప్పిన అసమాన్యులను గౌరవించుకుంటూ, ఆద్యంతం ఆహ్లాదకరంగా, సాంస్కృతిక కనువిందుగా చరిత్రలో చిరస్థాయిలో నిలిచేలా ఒంగోలు ఉత్సవాలు బుధవారం జరుగనున్నాయి. స్థానిక మినీ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10:15 గంటల వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఒంగోలు కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు, ఎంపీ శ్రీ.మాగుంట శ్రీనివాసులు రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ.దామచర్ల జనార్ధన రావు, రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ చైర్మన్ శ్రీమతి పొడపాటి తేజస్విని ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.

కార్యక్రమాలు ఇలా...

– ఉదయం 9 గంటలకు స్థానిక కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు.
–. 10 గంటలకు మాండొలిన్ స్వరాలు ( సుభాని బృందం ).
–. 10:10 గంటలకు శాస్త్రీయ నృత్య ప్రదర్శన ( ఆక్సా ఖాన్ బృందం ).
–. 10:30 గంటలకు ఒంగోలు తొలి అడుగులు ( దృశ్య, శ్రవణ ప్రదర్శన ).
–.10:50 గంటలకు వేదిక పైకి అతిథుల స్వాగతం.
– 11 గంటలకు జాతీయ గేయం ఆలాపన.
–. 11:10 గంటలకు జ్యోతి ప్రజ్వలన.
–. 11:15 గంటలకు అతిథుల సందేశాలు.
–. 12:15 గంటలకు పురస్కారాలు, సన్మానాలు.
–. 12:30 గంటలకు డప్పుల ప్రత్యేక ప్రదర్శన.
–. 12:45 గంటలకు సాంస్కృతిక ప్రదర్శనలు ( సన్నీ డాన్స్ మాస్టర్ బృందం )
– మధ్యాహ్నం ఒంటిగంటకు వందన సమర్పణ.
–. మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మినీ స్టేడియం నుంచి ట్రంకు రోడ్డు మీదుగా అద్దంకి బస్టాండ్ వరకు ఒంగోలు గిత్తల ప్రదర్శన మరియు ఒంగోలు గిత్తల అందాల పోటీలు.
–. సాయంత్రం 5:30 గంటలకు స్థానిక కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు.
– 6:30 గంటలకు తప్పెటగుళ్ళు ( ప్రత్యేక ప్రదర్శన ).
– 6:45 గంటలకు స్వాగత సుమాంజలి ( అయానా డాన్స్ బృందం ).
– రాత్రి 7 గంటలకు ఒంగోలు 150 ఏళ్ల ప్రస్థానం ( దృశ్య, శ్రవణ ప్రదర్శన ).
–. 7:10 గంటలకు ఒంగోలు వైభవ నృత్యం ( 150 మంది కళాకారిణులచే నిర్వహణ).
–. 7:30 గంటలకు వేదిక పైకి అతిథుల ఆహ్వానం.
–. 7:35 గంటలకు జాతీయ గేయం ఆలాపన.
– 7:40 గంటలకు జ్యోతి ప్రజ్వలన.
–. 7:45 గంటలకు అతిథుల సందేశాలు.
– 8:30 గంటలకు పురస్కారాలు, సన్మానాలు మరియు సావనీర్ ఆవిష్కరణ.
–. 8:45 గంటలకు ట్రాన్ యాక్ట్ ( రాయల్ డాన్స్ కంపెనీ ).
–. 9 గంటలకు సాంస్కృతిక ప్రదర్శనలు ( సన్నీ డాన్స్ మరియు ఆక్సా ఖాన్ బృందం ).
–. 9:15 గంటలకు నీత ( లైవ్ బ్యాండ్ ).
–. 10:15 గంటలకు వందన సమర్పణ మరియు జాతీయ గీతాలాపన, క్రాకర్స్ షో నిర్వహణ.

తరలిరానున్న అతిథులు

ఈ వేడుకలలో మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ.ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఒడిశా గవర్నర్ శ్రీ కంభంపాటి హరిబాబు, అసెంబ్లీ స్పీకర్ శ్రీ. చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ ఆనం రామ నారాయణరెడ్డి, జిల్లాకు చెందిన మంత్రులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, శ్రీ గొట్టిపాటి రవికుమార్, పలువురు ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు.

ప్రతిష్టాత్మకంగా అట్టహాసంగా నిర్వహించే ఈ వేడుకల్లో లక్షలాదిగా ప్రజలు పాల్గొనాలని కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, తేజస్విని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాట్లను చేశామని తెలిపారు.

# ఘనంగా గ్యార్మీ వేడుకలు.!!



**పెద్దవడుగూరు. సెప్టెంబర్ 29 క్రైమ్ కౌంటర్ సిరాము రిపోర్టర్** మండల కేంద్రమైన పెద్దవడుగూరు బీసీ కాలనీలో జండా కట్ట వద్ద గ్యార్మీ వేడుకలను స్థానిక ముస్లిం యువకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం యువకులు మాట్లాడుతూ గ్యార్మీ పండుగను ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# పోషకాహారంతోనే ఆరోగ్యం.

## ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత.



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత సూచించారు. మంగళవారం బోగారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. రోజువారీ ఆహారంలో పాలు, గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణీలు సమతుల్య పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి ఆరోగ్యంతోపాటు గర్భస్థ శిశువు ఆరోగ్యకరంగా ఎదగడానికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ.సుధా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, అంగన్వాడీ టీచర్ బత్తుల వసంత, ఆశా కార్యకర్తలు జెల్ల సంధ్య, జెల్ల పారిజాత, అంగన్వాడీ ఆయాలు రత్నం, ఎల్లమ్మ, పంజాల ధనమ్మతోపాటు గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# తుమ్మిడిహట్టి బ్యారేజీకి అనుమతులు ఇప్పించండి..

## కేంద్ర మంత్రి పాటిల్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి..



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:** తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఢిల్లీలో ఇవాళ (మంగళవారం) జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ ం152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చూడాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ కోరారు. ఆ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ఆధారంగా నీటిని ఎల్లంపల్లికి తరలించేందుకు వీలుంటుందని తెలిపారు. దాంతో నీటి తరలింపునకు అవసరమయ్యే విద్యుత్ వినియోగం, వ్యయం తగ్గుతుందని వివరించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్), సీతారామ సాగర్ బహుళార్ధక ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), గౌరవెల్లి రిజర్వాయర్లకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్యావరణ అనుమతులకు మార్గదర్శకాలను జారీ చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అనుమతుల జాప్యంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోందని రేవంత్ తెలిపారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని సీఎం రేవంత్ విన్నవించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించామని, నీటిపారుదల ప్రణాళిక, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తాము చర్చిస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. అలాగే, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఆధ్వర్యంలో చేపడుతున్న టెలీమెట్రీ యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని సీఆర్ పాటిల్‌ను కోరారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుకు అవసరమైన రూ.4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటు త్వరగా పూర్తి చేయడంతో పాటు రెండు, మూడో దశలకు సంబంధించిన యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు.

# టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన బాపు మల్ శెట్టి



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నారాయణఖేడ్ డివిజన్ నూతన కార్యవర్గ సభ్యులను టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాపు మల్ శెట్టి మంగళవారం తన స్వగృహంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. నూతన కార్యవర్గం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు వారి సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మునిగాల మానిక్ ప్రభు, డివిజన్ అధ్యక్షుడు పుట్టి సంజీవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖైసర్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సిద్ధారాం, కోశాధికారి ఇబ్రహీం, సహాయ కార్యదర్శులు డైనియల్, నాగ్ శెట్టి, మోహన్ రాథోడ్, ఈసీ సభ్యులు ప్రశాంత్, చోటు, పార్టీ నాయకులు మాణిక్యం ముదిరాజ్, సంగమేష్ చారి, శివరాజ్, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి.

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:** ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టేందుకు ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని, ఇందుకోసం సుమారు 325 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, డ్రైయర్లు, లారీలు, హమాలీలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, రైతులకు చెల్లించాల్సిన నగదు సకాలంలో వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు తదితర కనీస వసతులు కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించనున్నట్లు తెలిపారు. ఏ––గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 మద్దతు ధర చెల్లించనున్నట్లు వెంకారెడ్డి పేర్కొన్నారు

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 294 క్రిష్ణా బుధవారం 30- 09 - 2026 పేజిలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

## మామిడి తోటలో మృత్యువు కాటేసింది




**రెడ్డిగూడెం, క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)** ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండల పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. రాఘవాపురం సమీపంలోని మామిడి తోటలో వైర్లు దొంగిలించేందుకు వెళ్లిన ఇద్దరు వ్యక్తులు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను జంగాలపల్లికి చెందిన ఆరేపల్లి చెన్నారావు, రెడ్డి నాగరాజుగా పోలీసులు గుర్తించారు. మామిడి తోటలో విద్యుత్ వైర్లు తీసేందుకు ప్రయత్నించే క్రమంలో ప్రమాదం జరిగినట్లు అనుమా నిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

## విద్యుత్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచాలి

**– 62 ఏళ్ల పదవీ విరమణ అమలుపై ఎన్టీటీపీఎస్‌లో సమావేశం**



**ఇబ్రహీంపట్నం, క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)** విద్యుత్ ఉద్యోగులపై ఎలాంటి వివక్ష లేకుండా పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచి అమలు చేయాలని ఏపీ పవర్ ఎంప్లాయీస్ ఫోరం అధ్యక్షుడు గుత్తావిల్లి రామకృష్ణుడు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ రంగ ఉద్యోగులకు 62 ఏళ్ల పదవీ విరమణ వయోపరిమితిని అమలు చేయాలని కోరుతూ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీటీపీఎస్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 45ను విద్యుత్ రంగంలోని అన్ని యుటిలిటీల్లో పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రామకృష్ణుడు మాట్లాడుతూ విద్యుత్ రంగం అత్యవసర సేవల రంగమని, అనుభవజ్ఞులైన ఉద్యోగుల సేవలను కొనసాగించడం ద్వారా సంస్థలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. జీవో 45 అమలులో జాప్యం కారణంగా పదవీ విరమణకు చేరువలో ఉన్న ఉద్యోగుల్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించాలని కోరారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, 62 గ్రూపు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఐక్యంగా ముందుకు సాగాలని రామకృష్ణుడు పిలుపునిచ్చారు. సమస్య పరిష్కారం కోసం శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ ప్రయత్నాలను కొనసాగించాలని సూచించారు. సమావేశంలో ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ పి. శివరామాంజనేయులు, ఏపీ పవర్ ఎంప్లాయీస్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఎస్. కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎస్. శ్రీనివాసరావు, ఇన్‌సర్వీస్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల అభివృద్ధికి నాగల్గిద్దకు ప్రత్యేక నిధులు కోరిన మాణిక్ రావు పటేల్



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:** హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్ద మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ మాజీ మండల అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని గ్రామాల్లో రహదారులు, తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ వినతిపై ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సానుకూలంగా స్పందిస్తూ, నాగల్గిద్ద మండలంలోని గ్రామాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# ‘మిషన్ కర్మయోగి’ కి శ్రీకారం..

**– ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యానికి ‘మిషన్ కర్మయోగి’**

**– విజయవాడలో దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు ప్రారంభించిన సీఎం చంద్రబాబు**




**విజయవాడ, క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)** ప్రభుత్వ ఉద్యోగుల్లో సామర్థ్యాలను పెంపొందించడం, పరిపాలనా నైపుణ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ‘మిషన్ కర్మయోగి’ కింద ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో రెండు రోజుల పాటు జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరికి చెందిన అధికారులు, ప్రభుత్వ శిక్షణ సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ప్రభుత్వ శిక్షణ సంస్థలను కేవలం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే కేంద్రాలుగా కాకుండా.. వివిధ శాఖల పనితీరును మెరుగుపరిచే సామర్థ్య నిర్మాణ సంస్థలుగా తీర్చిదిద్దడంపై చర్చలు జరగనున్నాయి. ‘ఉన్నతి’ కార్యక్రమం ద్వారా సామర్థ్యాల పెంపు, ఐగాట్--మిషన్ కర్మయోగి వేదిక వినియోగం, ‘మిషన్ కర్మయోగి’ నాణ్యతా చట్రం, శిక్షణ సంస్థల నిర్వహణకు సంబంధించిన ముసాయిదా విధానం తదితర అంశాలపై సదస్సులో చర్చించనున్నారు. వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలు, ఉత్తమ పద్ధతులపై ప్రజెంటేషన్లు, పరస్పర చర్చలు కూడా నిర్వహించనున్నారు. ప్రభుత్వ శిక్షణ సంస్థలు ఉద్యోగులకు కేవలం కోర్సులు అందించడానికే పరిమితం కాకుండా.. ఆయా శాఖల పనితీరు, పరిపాలనా సామర్థ్యాల మెరుగుదలకు భాగస్వాములుగా మారేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. కేంద్ర సామర్థ్య నిర్మాణ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘సాధనా శృంఖల--2026’లో భాగంగా ఈ ప్రాంతీయ సదస్సు జరుగుతోంది. విజయవాడతో ప్రారంభమైన ఈ ప్రాంతీయ సదస్సుల శ్రేణిలో గువాహటి, లక్నో, పుణెలోనూ తదుపరి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## పల్లె పండుగ 3.0” కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని





**ఏలూరు జిల్లా ముదినేపల్లి::::: క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::::** పల్లె పండుగ 3.0” కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఈరోజు పెదపాలపర్రు గ్రామ శివారు చిన్న పత్తిపాడు గ్రామంలో సిసి రోడ్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి, వారి తనయుడు ఆదిత్య చౌదరి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గత ప్రభుత్వంలో అభివృద్ధి నిర్వీర్యం అయిందని ప్రతి గ్రామానికి త్రాగునీరు, వీధి దీపాలు,సి. సి. రోడ్లు, పోలవరం పట్టిసీమ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతర కృషి చేస్తూ మంచి తాగునీరు అందిస్తున్నారని, నిరంతరం ప్రజాసేవలో చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, ఆదిత్య చౌదరి, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి ధ్యేయంగా, ప్రజలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తూగ్రామాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు రాష్ట్రంలోనే 14వ స్థానంలో అభివృద్ధి లో వున్న మన కైకలూరు నియోజకవర్గం,మీ అందరి మద్దతుతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని,అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొత్త నాగేంద్ర కుమార్, బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ బొంగు రవి, జనసేన నాయకుడు ఏ. ఎన్.బాబు, పెదపాలపర్రు గ్రామ మాజీ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్, ఎలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, ఎంపీడీవో వైరామకృష్ణ, ఎమ్మార్వో ఎస్ లతీఫ్ పాషా, గ్రామ సచివాలయ సిబ్బంది, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ అధికారి హేమంబరధరరావు, గ్రామ ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

## మెరుగైన పీఆర్సీ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి : ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి.

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:** ఉపాధ్యాయ, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. చిట్యాల పురపాలక పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సంక్షేమానికి పీఆర్టీయూ కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి భావసారూప్యత కలిగిన సంఘాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. ముఖ్యంగా మెరుగైన పీఆర్సీ సాధన కోసం తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.దేశ పునర్నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీలతో పాటు



ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, ఏ. పద్మజ, కోణం శ్రీనివాస్, సీహెచ్. ప్రసన్న, ఎండీ. సాదిక్, ఎం. సౌమ్య, ఎస్.

# బి.శ్రీను నాయక్ కు ఘన సన్మానం.

## యూనియన్ కు మంచి పేరు తీసుకువస్తాను.- శ్రీను నాయక్.




క్రైమ్ కౌంటర్ :చిలకలూరిపేట–తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కమిటీ నిర్మాణంలో భాగంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట నుంచి బి. శ్రీను నాయక్ ను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగినది. దానిలో భాగంగా పట్టణంలోని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు, కార్యదర్శులైన తుర్లపాటి వెంకట నగేష్,గొట్టిపాటి సీతారామయ్య ఆధ్వర్యంలో బి.శ్రీను నాయక్ ను దుశ్శాలువాలతో సత్కరించారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ సలహాదారులు కొండ్రముట్ల నాగేశ్వరావు, బత్తుల విక్రమ్ తో పాటు పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బి.శ్రీను నాయక్ ను ఎన్నుకోవడం పట్ల జాతీయ అధ్యక్షులు మేడవరపు రంగనాయకులకు ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పల్నాడు జిల్లా అన్ని నియోజకవర్గాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని తెలియజేస్తూ భవిష్యత్తులో శ్రీను నాయక్ జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ రాష్ట్రస్థాయిలో ఇంకా మంచి పదవులు అలంకరించాలని కమిటీ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. చేతన్ న్యూస్ ఛానల్ అధినేత చెన్నకేశవుల రాంబాబు మాట్లాడుతూ మా మిత్రుడు పోరాట యోధుడు,జర్నలిస్టుల సమస్యలపై ఎప్పుడు పోరాడుతూ,జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ కి మంచి పేరు తీసుకొస్తూ అతను చేసినటువంటి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు రాష్ట్ర కమిటీని ఎన్నుకునే భాగంలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని బి.శ్రీనునాయక్ ను నియమించటం చాలా గర్వకారణం అన్నారు. ఆయన భవిష్యత్తులో ఇలానే జర్నలిస్టుల సమస్యలపై,ప్రజా సమస్యలపై పోరాడుతూ ఇంకా భవిష్యత్తులో మంచి పదవులు అలంకరించాలని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో బాణావత్ రాంబాబు నాయక్, మొహిద్దిన్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలంలో యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్‌పై అవగాహన అవసరం: ఎంఏఎం.కాలేజ్ ఆఫ్ ఫార్మసీ.

క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట– కేశానుపల్లి ఎంఏఎం ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం మరియు నేషనల్ ఫార్మసీ వీక్ సెలబ్రేషన్స్-- 2026లో భాగంగా రెండవ రోజు కార్యక్రమంగా “సైటూన్స్ -- కంబటింగ్ ఏంటిమైక్రోబియల్ రెసిస్టెన్స్ ”కార్యక్రమాన్ని నిర్వహించారు.



ప్రస్తుత సమాజంలో యాంటీబయాటిక్స్‌ను అవసరం లేకుండా ఉపయోగించడం, వైద్యుల సూచనలు లేకుండా మందులు తీసుకోవడం, సూచించిన మోతాదు మరియు కాలవ్యవధిని పాటించకపోవడం వంటి కారణాల వల్ల ఏంటిమైక్రోబియల్ రెసిస్టెన్స్ పెరుగుతున్నదని,దీనిపై విద్యార్థులు మరియు ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత అవసరమని కార్యక్రమంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు సృజనాత్మక కార్టూన్లు,వ్యంగ్య చిత్రాలు, సందేశాత్మక చిత్రాలు ద్వారా యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ వల్ల కలిగే సమస్యలను, యాంటీబయాటిక్స్ బాధ్యతాయుత వినియోగాన్ని మరియు “అంటిబయోటిక్స్ – – యూస్ రెస్పాన్సిబిలీ”అనే సందేశాన్ని ఆకట్టుకునే రీతిలో ప్రదర్శించారు. సులభంగా అర్థమయ్యే చిత్రాలు మరియు సందేశాల ద్వారా ప్రజల్లో యాంటీబయాటిక్స్‌పై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం. ప్రసాదరావు మాట్లాడుతూ యాంటీబయాటిక్స్‌ను అవసరమైన సందర్భాల్లో మాత్రమే వైద్యుల సలహాతో ఉపయోగించాలని, స్వయంగా మందులు కొనుగోలు చేసి వాడటం మరియు చికిత్సను మధ్యలో నిలిపివేయడం వల్ల యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని తెలిపారు.ఫార్మసీ విద్యార్థులు భవిష్యత్తులో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషించాల్సి ఉన్నందున,ప్రజలకు సరైన మందుల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు.పిసిఐ ఎలక్టెడ్ నోడల్ అధికారి డా. బి.రవితేజ మాట్లాడుతూ యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ అనేది ఒక్క వైద్య రంగానికి సంబంధించిన సమస్య కాదని, వైద్యులు, ఫార్మసిస్టులు,నర్సులు, రోగులు మరియు సమాజం మొత్తం కలసి బాధ్యతగా వ్యవహరించాల్సిన అంశమని పేర్కొన్నారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రజా ఆరోగ్య సందేశాలతో అనుసంధానం చేయడం ద్వారా సైటూన్స్ కార్యక్రమం మంచి అవగాహన సాధనంగా ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని డా.ఎస్. రాజిని,ఆర్. సౌందర్య,డా.కె.నాగలక్ష్మి, షాలెంరాజు సమన్వయం చేశారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ నివారణ, యాంటీబయాటిక్స్ బాధ్యతాయుత వినియోగం, వైద్యుల సూచనలను పాటించడం వంటి అంశాలపై సందేశాత్మక సైటూన్స్ రూపొందించారు. కార్యక్రమం ద్వారా “సరైన మందు –సరైన మోతాదు -- సరైన కాలవ్యవధి -- వైద్యుల సూచనతో మాత్రమే”అనే ముఖ్యమైన సందేశాన్ని విద్యార్థులు అందించారు. ఎంఏఎం ఫార్మసీ కళాశాల నిర్వహిస్తున్న ఈ నేషనల్ ఫార్మసీ వీక్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు ప్రజారోగ్యంపై బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

# దుర్గి కేజీబీవీ,ముటుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నూతన ఎస్ఎంసి చైర్మన్ గా మందా మరియదాసు,యేబు వైస్ చైర్మన్ గా కుక్కమూడి ప్రమీల,సామేలు.





క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం. దుర్గి మండల పరిధిలోని దుర్గి గ్రామంలో (కేజీబీవీ) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ముటుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మంగళవారం పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసి)చైర్మన్,వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ ఎన్నిక ఘనంగా నిర్వహించారు.

ఈ ఎన్నికల ప్రక్రియ పాఠశాల ప్రిన్సిపల్,

ఈ కమిటీ కన్వీనర్ ఆశాజ్యోతి పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగింది.ఈ ఎన్నికల్లో పాఠశాల నూతన ఎస్ఎంసి కమిటీ చైర్మన్ గా ఆత్మకూరు గ్రామానికి చెందిన మందా మరియదాసు,వైస్ చైర్మన్ గా ముటుకూరు గ్రామానికి చెందిన కుక్కమూడి ప్రమీల కమిటీ సభ్యుల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరియు ముటుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ చైర్మన్ మాచర్ల యేబు,వైస్ చైర్మన్ మాచర్ల సామేలు పాలకవర్గ ఎన్నిక ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల నూతనంగా ఎన్నికైన చైర్మన్ మంద మరియదాసు,మాచర్ల యేబు వైస్ చైర్మన్ కుక్కమూడి ప్రమీల,మ మాచర్ల సామేలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి,విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సమన్వయంతో పాఠశాలను జిల్లాలోని ఉత్తమంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ పదవులు మాకు రావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అంతకుముందు నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసి కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్,సభ్యులతో అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.ఉపాధ్యాయురాలు టీచర్ ప్రమాణ స్వీకారం చేయించారు.వారందరితో సంతకాలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుర్గి ఎంఈఓ 1 పి రమేష్ బాబు,ఎంఈఓ 2 బెంజిమెన్ హాజరై ఎస్ఎంసి కమిటీ ప్రాముఖ్యతను గురించి విధివిధానాలు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపరిచారు.

నూతన కమిటీ ఎన్నికను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ సభ్యులను శాలవాలతో ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

అలాగే ఎంఈఓ లను శాలవాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ పేరువాళ ఏసోబు,మాచర్ల మదర్,మాచర్ల శ్రీను,టిడిపి నాయకులు బృంగ లింగయ్య,వేణు మాచర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుల విజయ్ బాబు,పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుకుమూడి ప్రసాద్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.

# విస్సన్నపేటలో సామూహిక ఎలుకల నివారణ





ఎన్టీఆర్ జిల్లా: విస్సన్నపేట: క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి.ఈరోజు విస్సన్నపేట మండలంలోని అన్ని గ్రామము లోని రైతు సేవా కేంద్రాల వద్ద సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి జీ. రాజ్యలక్ష్మీ తెలియజేశారు. మండలంలోని విస్సన్నపేట మరియు చంద్రుపట్ల గ్రామాల్లో ఏవో పాల్గొని రైతులకు ఎలుకల నివారణ పై తగు సూచనలు మరియు జాగ్రత్తలు తెలియజేశారు. 96 గ్రాముల నూకలలో 2 గ్రాముల వేరుశనగ నూనె మరియు 2 గ్రాముల బ్రోమోడైలిన్ మందు కలిపిన మిశ్రమాన్ని 10 గ్రాములు పొట్లాలగా ఎలుకల బొరియలలో ఉంచాలని, ఒక ప్రాంతంలో రైతులందరూ ఒకేరోజు సామూహికంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలియజేశారు. బ్రోమోడలిన్ మందు కావలసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి 100% రాయితీపై ఉచితముగా పొందవలసిందిగా ఏవో రాజ్యలక్ష్మీ తెలియజేశారు. తదుపరి బ్రోమోడలిన్ మిశ్రమాన్ని తయారీ విధానాన్ని రైతులకి డెమో చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ఉషారాణి, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# బిన్ అండ్ బ్యాగ్ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలీల





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలంలోని హుస్సైనగరం, గారపాడు, లగడపాడు గ్రామాల్లో బిన్ అండ్ బ్యాగ్ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సాయి లీల పాల్గొన్నారు. అంతేకాకుండా స్వచ్ఛ రథం, ఐవి ఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మంగళవారం ఖమ్మం జిల్లా కోర్టుకు హాజరయ్యారు. 2021 డిసెంబర్‌లో జరిగిన ఖమ్మం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కేసు విచారణలో భాగంగా ఆయన కోర్టుకు హాజరైనట్లు తెలిపారు.ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన రాయల నాగేశ్వరరావు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపిస్తూ విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం ఆయనతో పాటు పలువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కేసు విచారణలో భాగంగా రాయల నాగేశ్వరరావుతో పాటు మిక్కిలినేని నరేంద్ర, ఐయినాల నరసింహారావు, జెర్రిపోతుల అంజనీ, బచ్చలకూరి నాగరాజు, అజ్గర్, మట్టా రవీందర్‌రెడ్డి, పురుషోత్తం తదితరులు కోర్టుకు హాజరయ్యారు

## నారాయణఖేడ్ మైనార్టీల సంక్షేమానికి మరిన్ని కుట్టు మిషన్లు

### మంత్రి అజారుద్దీన్‌ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల మంత్రి అజారుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి పనులపై చర్చించారు. గతంలో ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తి మేరకు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో షాదీఖానా నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు, మైనార్టీ మహిళల స్వయం ఉపాధి కోసం 200 కుట్టు మిషన్లు మంజూరు చేసినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద మైనార్టీ మహిళలు, యువతులకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అదనంగా మరో 500 కుట్టు మిషన్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే అదనపు కుట్టు మిషన్ల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, నారాయణఖేడ్ నియోజకవర్గ సర్వతోముఖ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

## సీఎంఆర్ స్కూల్ బొల్లారం విద్యార్థులకు 'బెస్ట్ పెర్ఫార్మెన్స్' అవార్డు



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: ఎస్ఆర్ఎస్ మ్యూజిక్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో నిర్వహించిన గ్రూప్ డాన్స్ పోటీల్లో సీఎంఆర్ స్కూల్ బొల్లారం విద్యార్థులు 'బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు'ను కైవసం చేసుకున్నారు. విజేత విద్యార్థులను మెడల్స్, పెర్ల్ చైన్లతో సత్కరించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ చైర్మన్ సౌజన్య రెడ్డి, డైరెక్టర్ అనురాధవిద్యార్థులనుఅభినందించి, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ లావణ్య విద్యార్థుల ప్రతిభపై హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. అద్భుతమైన కొరియోగ్రఫీ అందించిన డాన్స్ మాస్టర్ ప్రశాంత్ రాథోడ్, సహకరించిన హిందీ ఉపాధ్యాయురాలు ప్రియాంకను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న చైర్మన్ శ్రీ సి.హెచ్. శైలం రెడ్డికిఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ చెవిటితన దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన కార్యక్రమం




క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: ప్రపంచ చెవిటితన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగుల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. వినికిడి లోపం ఉన్న పిల్లలు, ఇతర దివ్యాంగులు తమ హక్కులను తెలుసుకొని అవసరమైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. దివ్యాంగుల పట్ల సమాజంలో సమానత్వం, గౌరవం, సహానుభూతి కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఆర్ఎంఓ రవి కుమార్, ఈఎన్‌టీ విభాగాధిపతి, వైద్యులు, సిబ్బంది, వినికిడి లోపం ఉన్న చిన్నారులు పాల్గొన్నారు.

## రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం-ఆర్డీవో అశోక్‌రెడ్డి.



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:భూముల రీసర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలో భూముల రీసర్వేపై మంగళవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రూపాని సుశీల అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్డీవో అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రీసర్వే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు.మండలంలోని పిట్టంపల్లి, పేరేపల్లి గ్రామాల్లో భూముల రీసర్వేకు గెజిట్ నోటిఫికేషన్ జారీ అయిందని తెలిపారు. పిట్టంపల్లిలో రీసర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని, పేరేపల్లిలో ప్రస్తుతం కొనసాగుతోందని చెప్పారు. గ్రామ పరిధిలోని 318 సర్వే నంబర్లలో ఉన్న భూములను సమగ్రంగా సర్వే చేయనున్నట్లు వెల్లడించారు.రీసర్వేలో తొలుత గ్రామ సరిహద్దులు, గ్రామకంఠం, ప్రభుత్వ భూములను గుర్తించి, అనంతరం పట్టా భూములు, రహదారులను సర్వే చేస్తామని వివరించారు. సర్వే సమయంలో రైతులు తమ భూముల వద్ద తప్పనిసరిగా హాజరై హద్దు రాళ్లను సర్వే బృందానికి చూపించాలని సూచించారు. భూముల హద్దులు స్పష్టంగా నమోదైతే భవిష్యత్‌లో భూ వివాదాలకు అవకాశం తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రతి రైతు భూమికి భూధార్ ఎల్‌పీఎం నంబర్ కేటాయించనున్నట్లు ఆర్డీవో తెలిపారు. రీసర్వే ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గ్రామస్థులు, రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో చిట్యాల తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐ అమర్‌నాథ్‌రెడ్డి, సర్వేయర్ రజనీకాంత్, జీపీఓ యాదయ్య, పంచాయతీ సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హిందీ భాషపై విద్యార్థులు ఆసక్తి పెంపొందించుకోవాలి

క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: హిందీ భాష ప్రాధాన్యాన్ని విద్యార్థులు గుర్తించి, భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు అన్నారు. కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన హిందీ పక్షోత్సవాల కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశంలో హిందీకి విశిష్ట స్థానం ఉందని, వివిధ ప్రాంతాలు, భాషలు, సంస్కృతులకు చెందిన ప్రజలను అనుసంధానించడంలో హిందీ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. విద్యార్థులు హిందీ భాషను నేర్చుకోవడంతో పాటు మాట్లాడటం, రాయడంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఈఎఫ్ఎల్‌యూ) హిందీ విభాగం పూర్వాధ్యక్షురాలు ప్రొఫెసర్ టి.జె. రేఖారాణి మాట్లాడుతూ హిందీ భాష, సాహిత్యం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు హిందీపై మక్కువ పెంచుకుని, భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

విశిష్ట అతిథిగా పాల్గొన్న ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ చిల్లప్ప అనిరుధ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. హిందీ వంటి భాషలను నేర్చుకోవడం వల్ల వివిధ ప్రాంతాల ప్రజలతో సులభంగా సంభాషించేందుకు, ఉద్యోగ రంగంలోనూ ప్రయోజనం పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

హిందీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. జి.ఎన్. జగన్ మాట్లాడుతూ హిందీ పక్షోత్సవాల ఉద్దేశం విద్యార్థుల్లో హిందీ భాషపై ఆసక్తిని పెంపొందించడమేనన్నారు.




హిందీ భాషా ప్రాధాన్యాన్ని విద్యార్థులకు తెలియజేసేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.హిందీ పక్షోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు హిందీలో ప్రసంగించడంతో పాటు కవితా గానం చేసి ఆకట్టుకున్నారు. వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

కార్యక్రమం ముగింపులో ముఖ్య అతిథి ప్రొఫెసర్ టి.జె. రేఖారాణి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు, అధ్యాపకులను మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. అడవి రాజు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. గుణాకర్, డా. మల్లిక, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. రాజేశ్ కుమార్, డా. హరిత, శైలజ, డా. అహల్య, ప్రొ. వెంకటరెడ్డి, డా. యాదగిరి, డా. ప్రదీప్, డా. లలిత, వనజ, డా. శోబన్‌బాబు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్య విద్యార్థికి ఆర్థిక చేయూత

### చదువుకు రూ.28 వేల సాయం అందించిన ఆర్యవైశ్య మిత్రులు



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: పేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని ఆర్యవైశ్య మిత్రులు తప్పీ గాంధీ, కలకోట లక్ష్మయ్య, పోతుగంటి వెంకటేశ్వర్లు, చల్లా సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.సూర్యాపేటకు చెందిన మిర్యాల సంపత్ కుమార్తె చదువు కోసం అవసరమైన రూ.28 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇందులో మిర్యాల రామమూర్తి ద్వారా రూ.10 వేలు, పలువురు దాతల సహకారంతో మరో రూ.18 వేలు సేకరించి మొత్తం రూ.28 వేల ఆర్థిక సహకారం అందజేశారు.ఈ కార్యక్రమానికి కుక్కడపు శ్రీనివాస్, యామా ప్రభాకర్, కర్నాటి శ్రీనివాస్, కక్కిరేణి శ్రీనివాస్, చల్లా పాండయ్య, పబ్బతి వేణుమాధవ్, గజ్జల రవీందర్, గజ్జల మురళి, నకిరేకంటి భరత్, పబ్బతి ప్రవీణ్, తిపిరిశెట్టి కళ్యాణ్, పాలవరపు వెంకటేశ్వర్లు రాణి, దేవరశెట్టి నాగరాజు, పోతుగంటి మల్లికార్జున్, తిరుమల ప్లైవుడ్స్, పెనుకొండ మల్లికార్జున్, డోగుపర్తి ప్రవీణ్, రాచకొండ శ్రీనివాస్, అడ్డగూడూరు శ్రీనివాస్, భానుపురి సేవా బృందం, ప్రొద్దుటూరు నాగప్రసాద్, చల్లా మధు, గ్రంధి రవీందర్, నూక వెంకటేశం గుప్తా, కందిమల్ల మధు, ఇమ్మడి సందీప్, సింగిరికొండ సుకుమార్, తెడ్ల కిషోర్, మనసాని నాగేశ్వరరావు తదితరులు సహకరించారు.ఈ సందర్భంగా ఆర్థిక సహకారం అందించిన ఆర్యవైశ్య మిత్రులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎన్నికలకు ప్రాధాన్యం

### గుర్తింపు సంఘం ఎన్నికల అనంతరం విలీనంపై నిర్ణయం: కాంగ్రెస్ నేతలు

క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: పదేళ్ల తర్వాత జరుగుతున్న ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలకు ప్రాధాన్యం ఉందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై ఎన్నికల అనంతరం ఎన్నికైన కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చించి ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వర్గాలు కూడా గుర్తింపు సంఘం ఎన్నికల అనంతరం విలీన ప్రక్రియను కొనసాగిస్తామని ఇప్పటికే వెల్లడించాయి. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ ఎన్నికల ఇన్‌చార్జి బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, టీఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి మాట్లాడారు. టీఎంయూ మద్దతుతో పోటీ చేస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్, టిడబ్ల్యూయూ ఐక్య కూటమికి కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన సందర్భంగా సమావేశం నిర్వహించారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని, ఎన్నికల అనంతరం ఏర్పడే కార్మిక సంఘం కార్యవర్గంతో చర్చించి నిర్ణయం తీసుకుంటుందని వారు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీలో ఎన్నికలు జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తింపు సంఘం



ఎన్నికలకు అవకాశం కల్పించిందన్నారు. సూర్యాపేట ఆర్టీసీ కార్మికుల ఓటు హక్కును ఆలోచించి వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ వీరన్న నాయక్, చింతమళ్ల రమేష్, పాండు నాయక్, నాగు నాయక్, తొడుసు లింగయ్య, ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు..



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:పెన్ పహాడ్ మండల పరిధిలోని అనంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ సూర్యపేట డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం నిర్వహించారు ఒక్క రోజు జరిగిన సూర్యపేట డివిజన్ స్థాయి లో సీనియర్స్ జూనియర్ మహిళలు, పురుషుల కబడ్డీ పోటీలు మంగళవారం సాయంత్రం ముగిశాయి.సీనియర్ పురుషుల విభాగంలో మొదటి బాహుమతి ఆత్మ కూర్ (ఎస్) రెండో బహు మతి చివ్వెంల సీనియర్ , మహిళల విభాగంలో మొదటి బహు మతి సూర్యపేట రూలర్ రెండో బహు మతి.చివ్వెంల అండర్ 14 మొదటి బహు మతి జూనియర్. బాలురు ఆత్మ కూర్ (ఎస్ ) రెండో బాహు మతి సూర్యపేట రూలర్ అండర్ 14 మహిళ లు మొదటి బహు మతి పెన్ పహాడ్ రెండో బహు మతి చివ్వెంల జట్లు విజేతలుగా నిలిచాయి. ఈ. కార్యక్రమాని ఏఐ సి.సి సభ్యులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమానికి సర్పంచ్ మామిడి శోభ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యం ఈ ఓ నకిరేకంటి రవి . కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రవీందర్ . సూర్యపేట ఎం ఈ. ఓ శ్రీనివాస్ గౌడ్ పి ఈ టి లు ప్రమీల. సునీత .రాము.అంజయ్య. కిరణ్ కుమార్.కుంభం శ్రీనివాస్ . విజేతలకు బహుమతుల దాత మామిడి నాగరాజు రాజేశ్వరి. పూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు

# నేడే డయల్ యువర్ డిఎం



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: కుషాయిగూడ మరియు ఎ ొ రి స ొ ం ొ ప్రాంతప్రజలకుతెలియజేయునది ఈ రోజున ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కుషాయిగూడ డిపో మేనేజర్ వి .వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆర్టీసీకి సంబంధించిన సమస్యలు, మరియు సూచనలను మా దృష్టికి తీసుకురావాలనీ తద్వారా ఆర్టీసీ సేవలను మరింత విస్తృత పరిచి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే అవకాశం కల్పించగలరని కోరారు.
సంప్రదించవలసిన ఫోన్ నంబరు 7382826145 తెలిపారు

# నారాయణ ఈ-కిడ్స్ లో ఘనంగా 'స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్'



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:చౌటుప్పల్ లోని నారాయణ హై స్కూల్ లో ఈ-కిడ్స్ ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు 'స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్' కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని, ప్రతిభను వెలికి తీసేందుకు ఈ ప్రదర్శన దోహదపడుతుందని పాఠశాల యజమాన్యం తెలిపింది.గడిచిన మూడు నెలల కాలంలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులు ఒక 'సైన్స్ ఫెయిర్' తరహాలో ప్రదర్శించి, తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో స్వయంగా వివరించారు. చిన్నతనంలోనే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు వెల్లడించారు. పిల్లల ప్రదర్శనను చూసి తల్లిదండ్రులు ఎంతగానో ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీజీఎం వెంకటరమణారెడ్డి, ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, ఈ-కిడ్స్ ఆర్ అండ్ డి ప్రతినిధి సంగీత, ప్రిన్సిపాల్ నవనీత, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, కోఆర్డినేటర్ హరీష, డీన్ వెంకన్న, ఏవో బాతరాజు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### వంద పడకల ఆసుపత్రి పనులు వేగంగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: కోదాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలను అన్ని సౌకర్యాలతో ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధికి రూ.26 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. అవసరమైన వైద్యులు, సిబ్బంది నియామకాలకు కృషి చేస్తానన్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సమావేశంలో వైద్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పబ్బు రాజు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ తల్లి పబ్బు వజ్రమ్మ రెండు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మల్కాపురంలోని వారి స్వగృహాన్ని సందర్శించారు.?ఈ సందర్భంగా వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించిన ఎంపీ, అనంతరం రాజు గౌడ్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు.?ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ్మా గౌడ్, ఆందోళ్ మైసమ్మ దేవాలయ చైర్మన్ కంచర్ల అశ్విని రెడ్డి, కౌన్సిలర్ బద్రి గాలయ్య, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, వార్డు సభ్యులు పక్కిరు వంశీధర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, దొనకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కల్వేర్ మండల సమాఖ్యలో శిక్షణా కార్యక్రమం,సర్వసభ్య సమావేశం





క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఏపీఎం వంశీకృష్ణ సమక్షంలో మండల సమాఖ్య సీఆర్పీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించడంతో పాటు జీఆర్సీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల కార్యకలాపాలు, సభ్యులకు అందుతున్న సేవలు, సమస్యల పరిష్కారం, సంఘాల బలోపేతం తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివశ్రీనివాస్, సర్పంచ్ గంగారాం, ఎంపీడీవో హరినాథ్, సీఆర్పీలు మంజుల, శ్వేత, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి రేణుక, కోశాధికారి లక్ష్మీ, సీసీలు సాయిలు, బేబీ, అకౌంటెంట్ శోభన్, గ్రామ సంఘాల ఓబీలు, వీఓలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా జీఆర్సీ కేంద్రం ద్వారా సభ్యులకు అవసరమైన సేవలు, సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండే అవకాశాలపై అవగాహన కల్పించారు.

# రేజింతల్ సిద్ది వినాయక ఆలయ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ






క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా రేజింతల్‌లోని సిద్ధి వినాయక ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆలయాన్ని సందర్శించి భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో భక్తుల రాకపోకలు, క్యూలైన్ల నిర్వహణ, వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించిన ఎస్పీ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తులు పోలీసులకు సహకరిస్తూ క్రమశిక్షణతో క్యూలైన్లలో స్వామివారిని దర్శించుకుని ప్రశాంతంగా తిరిగి వెళ్లేలా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, రూరల్ ఇన్‌స్పెక్టర్ హనుమంతు, ఎస్ఐలు సుజిత్, క్రాంతి పాటిల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేపల విత్తనోత్పత్తిపై శిక్షణ



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29:దేశవాళీ కార్ప్ చేప పిల్లల విత్తనోత్పత్తి, యాజమాన్యంపై మత్స్య రైతులు, మత్స్యకారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం రెండో రోజు మంగళవారం విజయవంతంగా ముగిసింది. పాలేరు మత్స్య పరిశోధన స్థానం ఆధ్వర్యంలో, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం సహకారంతో, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ఆర్థిక సహకారంతో ఈ శిక్షణ నిర్వహిస్తున్నారు.రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని వివిధ మండలాలకు చెందిన 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు శిక్షణలో పాల్గొన్నారు. మత్స్య శాస్త్రవేత్త బి. రవీందర్ చేపల చెరువుల్లో వినియోగించాల్సిన వివిధ రకాల ఎరువులు, వాటి మోతాదులు, పాచి అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. రైతులతో స్వయంగా చెరువుల్లో ఎరువులు వేయించారు. చేపలకు హార్మోన్ ఇంజక్షన్లు ఇచ్చే విధానం, మోతాదుపై రైతులతో ప్రత్యక్షంగా సాధన చేయించారు. మత్స్య శాస్త్రవేత్త పి. శాంతన్న తల్లి చేపల పెంపకం, యాజమాన్య పద్ధతులు, మేత నిర్వహణపై వివరించారు. మత్స్య శాస్త్ర నిపుణుడు ఎం. కార్తీక్ చేపల పెంపకంలో నీటి నాణ్యతను కాపాడే విధానం, నర్సరీ చెరువుల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు.

# క్యాన్సర్ మందు తయారీ,

క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 29: ఔషధాలు, వైద్య పరికరాల తయారీ, అమ్మకం ధరల వ్యత్యాసంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ముఖ్యంగా క్యాన్సర్ మందుల తయారీ ధరకు, వాటి ఎమ్మార్పీ కి మధ్య భారీ వ్యత్యాసం ఉండటంపై కేంద్ర ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించింది. మందులు, వైద్య పరికరాల ధరలపై దాఖలైన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా క్యాన్సర్ మందు తయారీకి రూ.3 వేలు అవుతుండగా.. ఎమ్మార్పీ రూ.27 వేలుగా ఎలా నిర్ణయిస్తారంటూ కేంద్రాన్ని నిలదీసింది. మందులు, వైద్య పరికరాలను నిత్యావసర సరకులుగా పరిగణించి, వాటి ధరలను నియంత్రించేందుకు మరింత సమర్థవంతమైన విధానం ఎందుకు తీసుకురావడం లేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.